
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2565

3-10-80

క రూపాయి




గెలవండి తెలుపు యుద్ధం
Bonus
DETERGENT BAR
బోనస్ బార్ సిద్ధం
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
బోనస్ శక్తిని పరీక్షించి చూడండి.
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్. సాటిలేని పొదుపు—
గుర్తింపు గల మరే డిటర్జెంట్ బార్‌తోనైనా సరే దీని
పనితనాన్నీ, వెలనీ పోల్చిచూడండి.
పసుపు, ఆకుపచ్చ రంగుల్లో దొరుకుతుంది
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
Bonus
DETERGENT BAR
టాటావారి తయారీ
CASTB-26-223 TL

2.5065

రు. 43-00 ఆదాచేయండి

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి 4వ. వర్ధంతి సందర్భముగా

ఆంధ్ర పాఠక లోకానికి ఒక అపూర్వ అవకాశం

విశ్వనాథవారి "పురాణవైర గ్రంధమాల" పునర్ముద్రణ

(భారతదేశ చరిత్ర ఆధారంగా రచింపబడిన రాజకీయ నవలలు)

బారు పంచరంగుల ముఖ చిత్రములతో

నవంబరు 2వ తారీఖున వెలువడుతున్నాయి

1. భగవంతుని మీది పగ	15·00	7. అమృతవల్లి	12·00
2. నాస్తిక ధూమము	15·00	8. పులిముగ్గు	12·00
3. ధూమ రేఖ	15·00	9. నాగసేనుడు	12·00
4 నందోరాజా భవిష్యతి (రాక్షసమంత్రి నీతి)	15·00	10. హెలీనా (గ్రీకు సేనాపతి సెల్యూకసు కుమార్తె వివాహగాథ)	15·00
5. చంద్రగుప్తుని స్వప్నము (చాణక్యమంత్రి నీతి)	15·00	11. వేదవతి	15·00
6. అశ్వమేధము	12·00	12. నివేదిత	15·00

1. 168/-రు.ల విలువగల పైపూర్తి సెట్టు విడుదలనాటికి ముందుగానే మీరు రిజర్వు చేసుకొంటే 125/-రు.లకే ఉచిత పోస్టేజితో లభ్యమగును. మీరు చేయవలసినదల్లా రు.120/- వెంటనే డి.డి. ద్వారాగాని, M.O. ద్వారాగాని పంపటమే. విడుదల అయిన తరువాత మీ సెట్టు, మిగిలిన అయిదు రూపాయలకు V.P.P. ద్వారా పంపబడును.

2. విడి పుస్తకములు కావలసిన వారు పుస్తకముల ఖరీదులో రూపాయి తగ్గించి M.O చేసినచో పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ ఒక్క రూపాయికి V.P.P. పంపగలము.

3. ఈ అవకాశం నవంబరు 2వ. తారీఖు వరకే. ఆ తేదీ లోపల మాకు అందిన ఆర్డర్లు మాత్రమే అంగీకరించబడును వెంటనే మీ సెట్టు తగ్గింపబడిన ధరకే రిజర్వు చేసుకొనండి.

"DOLPHIN"

VISWANADHA PAVANI SASTRY B.Com;

V.S.N & CO, MARUTHI NAGAR, VIJAYAWADA-520004, Phone: 61378

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 3-10-'80
రౌద్రినామ సం. భాద్రపద బ. దశమి
సంపుటము 74 : సంచిక 3
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు 54-60
ఆరు మాసాల చందా రు 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ముఖచిత్రం

వినాయకచవితి సంచికలోని కార్టూన్స్ చాలా బాగున్నాయి. ముఖ్యంగా కాటూరిగారి కార్టూన్స్ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించాయి. మువ్వల మురళి సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా సాగుతున్నది. "హే బొజ్జగణపయ్యా" బాబూగారి ముఖచిత్రం చక్కగా తీర్చిదిద్దారు. కొత్త కార్టూనిస్టులను కూడా ప్రోత్సహిస్తున్నందుకు మా ధన్యవాదాలు.

రాకుర్తి సత్యనారాయణ, శ్రీనివాస్, రామలక్ష్మి, ఆదిమహాలక్ష్మి (కాకినాడ)

వినాయక చవితి ప్రత్యేక హాస్య సంచిక!

మిగిలిన పత్రికలకన్నా, ఆంధ్ర సచిత్ర వారపత్రిక వారు, 'వినాయకచవితి'కి ప్రత్యేకమైన హాస్య సంచిక (19.9.80)ను విడుదల చేస్తున్నారంటే ఒక ప్రత్యేకత. అసలు వినాయకచవితిని 'హాస్య సంచిక'గా ప్రారంభించడం బహుశా మీతోనే ప్రారంభం అయి ఉండవచ్చు. ఈనాటికి మిగిలినపత్రికలు ఇదే సంప్రదాయాన్ని అనుసరించడం ఆంధ్రవారపత్రిక పాఠకులకు ఒక గౌరవం అని చెప్పక తప్పదు. గణపతిని గురించి వేసిన ప్రత్యేకమైన వ్యాసాలుఎంతో బాగున్నాయి. అలాగే కార్టూన్స్ హాస్యభరితంగా ఉండటం కూడ ఒక ప్రత్యేకత. 'వినాయక చవితి' హాస్య సంచికలో పాఠకులు ఊహించని విధంగా ఆఖరికి సినీమాశీర్షికలో కూడా 'సినిమా వినోదిని' పేరు మీద చక్కటి జోక్సును ప్రచురించిన సంపాదకుల ధాటిని అభినందించకుండా ఉండలేక పోతున్నాను. ఇటువంటి ప్రత్యేకతలను ప్రతిసంచికలోను నిలుపుకోవాలని, పాఠకుల అభిమానాలు ఎప్పుడూ ఉంటాయని ఆశిస్తున్నాను.

బొజ్జా వేంకటేశ్వరరావు (విశాఖపట్నం)

కార్టూన్స్

వినాయకుడి ముఖచిత్రముతో వెలువడిన ప్రత్యేక సంచిక చాలాఆకర్షణీయంగా ఉంది. లోపలి పేజీలలో ప్రచురించిన కథలు చాలా బాగున్నాయి. ప్రత్యేక సంచికను చాలా చక్కగా అలంకరించి విడుదల చేశారు. ప్రత్యేక సంచికలో ప్రచురించిన కార్టూన్‌లు మమ్మల్ని చాలా నవ్వించాయి. మంచి మంచి జోక్సులను ప్రచురించారు.

కె. వెంటారెడ్డి (నంకిరెడ్డిపల్లి)

వ్యాసాలు

ఆంధ్ర సచిత్రవారపత్రికలో వచ్చిన కలం ప్రక్కన పెట్టని కథక చక్రవర్తి 'కొడవటి గంటి కుటుంబరావు' గారి గురించి వీరాజీగారు వ్రాసిన సంతాప వాక్యాలకు నా కళ్ళు చెమర్చాయి. సాహిత్య క్షేత్రంలో ఒక మహావృక్షం కూలిపోయినట్లే — కొడవటిగంటి పదవీ (జీవిత) విరమణతో.

ఆదిత్యకుమారి (పార్వతీపురం)

(57వ పేజీ చూడండి)



డైరి

ప్రాణస్నేహం!

కోయంబత్తూరు పీలమేడుకు చెందిన 22 ఏళ్ల శివకామి, 26ఏళ్ల ఇంద్రాణి,25ఏళ్ల కృష్ణవేణి అనే ముగ్గురు స్నేహితురాళ్లు చిన్నప్పటి నుంచి కలసి మెలసి ఉండేవారట. కలసి సినిమాలకు వెళ్లేవారట. ఒక్కరోజుకూడా ఒకరి నొకరు చూసుకో కుండా ఉండేవారు కాదట. మొన్న మధ్య శివ కామికి వివాహమై అత్తారింటికి వెళ్లిపోయిందట. వెళ్లేముందు స్నేహితురాళ్లనిద్దర్నీ కౌగిలించుకుని భోరున ఏడ్చిందట. వెళ్లిన కొన్నాళ్లకి తిరిగి వచ్చిం దట. సెప్టెంబరు నాలుగో తేదీన స్నేహితురాండ్రు ముగ్గురూ కలుసుకుని ఒకరినొకరు సోదర్చుకున్నా రట. తాము ఒకరినొకరు విడిచి ఉండడం అసాధ్య మని రూఢీ చేసుకున్నారట. ఆ మర్నాడు వారి శవాలు పీలమేడులోని మురుగన్ ఆలయం సమీపంలో తేలుతూ కనుపించాయట. వారి ముగ్గురి చీరలూ ఒక చీరకో చీర ముడివేసి ఉన్నదట.

గాడిద మహిమ !

దొడ్డ బల్లాపూరుకు చెందిన గుడ్డరహళ్లి అనే వూరిలోని మహిళలు ఆ వూరిలోని గాడిదలకు మంగళ స్నానాలు చేయించి, చీరలు కట్టి, కాళ్లకు పసుపు రాసి, ముఖాలకు కుంకుమ దిద్ది, హారతు లిచ్చి, సన్నాయి వగైరా మంగళ వాద్యాలతో వూరే గింపు చేశారట. వూర్లో వానలు లేకపోతే గాడి దలను పూజిస్తే వానలొస్తాయని ఆ వూరి వారి నమ్మ కట. ఆ వూరేగింపు ప్రారంభమయిన ఒక గంటలో వాన కురవనారంభించిందట. ఆహా ! కలియుగ గాడిదకెంత మహాత్యమో!

వైద్య నారాయణులు !

లోకంలో వైద్యం ఎందుకు పుట్టిందో తెలీదు కానీ, వైద్యులు మాత్రం రోగులను రక్షించడానికి మేం లేము అనేలా ప్రవర్తిస్తున్నట్లు అనేకొక్క నిదర్శనాలు దొరుకుతున్నాయిక్కడ. వైద్యుల నిర్లక్ష్య ప్రవృత్తుల వల్ల ఎందరో రోగులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కొందరు అవ యవాలు పోగొట్టుకుంటున్నారు. హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యుల నిర్లక్ష్యం వల్ల పసిపిల్ల నజీన్‌బానో తన చక్కని కన్నును పోగొట్టు కుంది. కడుపునొప్పి అని ప్రభుత్వ ఆసుపత్రిలో (బీహారు) చేరిన రామ్‌బాబూ యాదవ్ అనే అతని పొట్టలో డాక్టర్లు కత్తెరలు పెట్టేసి కుట్టే యడం వల్ల అతను ప్రాణాన్నే కోల్పోయాడు. గుజరాత్‌కు చెందిన నరేంద్ర పాండ్య అనే అతనికి కుక్క కరిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వారు ఇంజక్షనివ్వనారంభించారట. ఆ ఇంజక్షనిచ్చే

సరికి అతనికి తల దిమ్మెక్కి క్రింద భాగం శరీర
మంతా మొద్దు బారినట్టనిపించనారంభించిందట.
ఈ సంగతి డాక్టర్లతో చెప్తే మరేం ఫర్లేదని
మరో నాలుగింజక్షన్లిచ్చారట. దాంతో అతని రెండు
కాళ్ళూ పూర్తిగా చచ్చుబడిపోయాయిట. అన
కతనికి 16 నెలలు వైద్యం చేసినా ప్రయోజనం
లేకపోయిందట. ఈ సందర్భంగా అతని తరపున
కేసు వో యిద్దరు లాయర్లు మూడేళ్ల కాలం
నడిపితే, యిటీవల కోర్టు ఆ నరేంద్ర పాండ్యకు
గుజరాత్ ప్రభుత్వం నష్ట పరిహారంగా లక్ష
రూపాయలివ్వాలని తీర్పునిచ్చిందట. స్టేటింకా
డబ్బివ్వక హైకోర్టు కెళ్తానన్నాదట.

రోగాల్ని కనిపెట్టే గీతలు !

పుట్టుకతో వచ్చే రోగాలను చేతి రేఖలలోనూ,
కాలి రేఖలలోనూ కనిపెట్టవచ్చునని హైదరాబాద్
అమీర్ పేటలోగల జినిటిక్స్ ఆసుపత్రికి చెందిన
డాక్టర్ బాలిరెడ్డి తెలియజేశారట. ధర్మోగ్లిఫిక్స్
అనే పద్ధతి ద్వారా చేతి, కాలి రేఖలను విమర్శించి
చూడవచ్చునని ఆయనన్నారట. ఇటీవల మాచ
కమ్మల కేసులు తాను పరిశీలిస్తున్నట్టు బహిష్టు
అవని యీరకం స్త్రీలకసలు గర్భకోశం ఉండనే
ఉండదని ఆయనన్నారట.

అమ్మాయి సాహసం !

సెట్టిపల్లి అనే గ్రామంలో వో దొంగ ఒక
ఇంటిలోకి ప్రవేశించి తన పని పూర్తి చేసుకుని
బయటికొచ్చి నేల మీద నిద్ర పోతున్న వో
అమ్మాయి కాలు తొక్కాడట.దాంతో ఆ అమ్మాయి
లేచి చూసి, ఎగిరి గంతేసి ఆతన్ని పట్టుకోబోతే
అతనామె నోట్లో గుడ్డకుక్కేసి, చేతులూ కాళ్ళూ
కట్టెయ్యపోయేసరికామె తన తలగడా క్రింద దాచు
కున్న కత్తితో ఆతన్ని పొడిచిందట.దాంతో ఆ దొంగ
సరుకంతా అక్కడ వదిలేసి పారిపోయాడట.

పుట్టబోయే బిడ్డ ఎవరో చెప్పే కాగితం !


పుట్టబోయే శిశువు మగా, ఆడా అని నిర్ణయించి
చెప్పగలిగే సాధనాన్ని టోక్యోలో విజ్ఞానులు కను
గొన్నారట. రసాయన సంయోగం చెందిన వో
లిట్మసు కాగితాన్ని భూశాస్త్రజ్ఞులు రూపొందిం
చారట. అయిదారు నెలల గర్భిణి స్త్రీలకు పుట్ట
బోయే పిల్లల సెక్సు యీ కాగితం ద్వారా చెప్ప
వీలవుతుందని అన్నారట వారు. అయితే యీ
కాగితం గర్భ స్రావానికి కూడా ఉపయోగించ
వచ్చుననే వాదన కొంత మందికున్నదట.

పట్టువిడవని వేలాయుధం !

కాలికట్టులో గత 18 రోజులుగా 45 విష
సర్పాల మధ్య అద్దాల గదిలో నివసిస్తున్న వేలా
యుధం అనే అతన్ని యిప్పటికి పాములు ఎనిమిది
సార్లు కరిచాయట. పాము కరిచిన వెంటనే అతను
ఆ చోటున్నోట్లో పెట్టుకుని, విషం పీల్చి ఉమ్మేస్తూ
వచ్చాడట. మొన్న నల్ల త్రాచు కాటుకు మైకం
వస్తే డాకర్లు మూడ్రోజులు వైద్యం చేశారట.
అనంతరం మళ్లీ ఎంత వద్దన్నా వినక ఆ పాములతో
ఉండడానికి అద్దాల గదిలోకి వెళ్లి పోయాడట.

ముక్కు కొరికిన మొగుడు !

బెంగుళూరుకు చెందిన 28 ఏళ్ల సుగుణవేణి
అనే ఆమెకూ, ఆమె భర్త జయరామన్‌కూ తగూ
వచ్చి ప్రతిదినమూ కీచులాడుకోడం నచ్చక సుగుణ
వేణి విడాకులను కోరి, కోర్టుకు దరఖాస్తు పెట్టు
కుని వేరే ఉంటూ ఉన్నదట. వోరోజామె ఆఫీసుకు
వెళ్తూండగా ఆమె భర్త ఆమెమీదికి ఎగిరి
లంఘించి, గమ్మున ఆమె ముఖాన్ని తన రెండు
చేతులతోనూపట్టుకుని చప్పున ఆమె ముక్కును
ముక్క వూడేలా కొరికేశాడట. మొర్రోమని
విలవిల్లాడి తన ముక్కు ముక్క వూడిపోకుండా
కాపాడుకుందట. ముక్కు ముక్క వూడి క్రింద
పడకపోయినా, ముక్క మాత్రం తెగిందట. ఎందు
కటుల చేసితివి అనాతన్నడిగితే— "అది అద్దంలో
చూసుకున్నప్పుడల్లా నేను గుర్తుకురావడానికి చేశాను.
యావజ్జీవితం నన్ను మరచి పోలేదు. హవుదు"
అన్నాడట.



సీరియల్

ముళ్ళ మురళి

ఆర్. సంధ్యాదేవి

(గతసంచిక తరువాయి)

జరిగిన కథ —10 : పి. యు. సి. పాసయిన మల్లిఖార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయ మేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మా, బలభద్రరావు గార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లిఖార్జునరావు. అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లిఖార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు. కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి ద్వారా అతని తల్లిదండ్రుల అడ్రస్ కనుకొని, వెళ్ళి హరిత పెండ్లి విషయం మాట్లాడివస్తాడు మల్లిఖార్జునరావు. కృష్ణసుమంత్ తల్లిదండ్రులు వచ్చి, హరితతో అతని పెళ్ళి నిశ్చయం చేసి వెళ్తారు. కృష్ణసుమంత్, హరితల వివాహం అతివైభవంగా జరిగిపోతుంది. కొన్ని కారణాలవల్ల కృష్ణసుమంత్, హరితల మధ్య ఘర్షణలు మొదలౌతాయి. రోజా తల్లి చనిపోగా, ఆమె కర్మకాండలన్నీ కృష్ణసుమంతే జరిపిస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల మధ్య అక్రమ సంబంధం ఉన్నదని ఒకామె ద్వారా తెలుసుకొన్న హరిత, భర్తను నిలదీసి అడుగుతుంది. అతని నుండి ఏ సమాధానం రాకపోయేసరికి, తన అన్నగారు వాళ్ళు వూరినుండి రాగానే వాళ్లదగ్గరకు వెళ్లిపోవడానికి నిశ్చయించు కొంటుంది హరిత. ఈలోగా తను వుంటున్న వీధిలోని వాళ్లంతా సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుస్తుంటే భరించలేక కృష్ణ సుమంత్ ఇంటికి వచ్చినరోజాను అతను తన గెస్ట్‌రూంలో వుంచుతాడు.

"అమ్మో! ఏంతెలియనట్టు వుంటుంది" అని ఒకరూ.

"దీనికి ఇదేంబుద్ధి!"

"తల్లిపోయిన తరువాత మరీ తెగించేసింది."

"ఇక ఈ పిల్లను ఎవరు పట్టుకోగలరు ?"

"ఇక ఆ సంగతి వదిలేయవేతల్లి ! ఇంకా వూరుకుంటే మనయిళ్ళమీద పడుతుంది. అందరివీ పచ్చని సంసారాలే! ముందు ఈవీధి లోంచి దీన్ని గెంటేయాలి"

అలా అంతా తలోమాటా అంటూ అంతా ఏకమైపోయి ఇంటిమీదకు వచ్చి కేకలు వేసారు. యింట్లో వుండడానికి వీల్లేదు. వెంటనే యిల్లు ఖాళీచేసేయమని అనటంతో అవమానంతో తలఎత్తుకోలేక, ఇక ఆయింట్లో వుండలేక పనిమనిషికి డబ్బుఇచ్చి పంపేసి, ఇళ్ళుతాళం వేసేసి వచ్చేశాను. అంటూ చెప్పింది.

రోజాకు ఆ మాటలు అన్నీ చెప్తుంటే దుఃఖం ఆగలేదు. ఎంతసేపుగానో ఏడ్చినట్టు కళ్ళు ఎర్రగా, కనురెప్పలు ఉబ్బిపోయి ముఖంఅంతా ఎర్రగా కందిపోయి వుంది.

అంతావిన్న కృష్ణసుమంత్‌కి హృదయం ద్రవించిపోయింది. అంతా తనసుంచి కదా ఈమె ఇన్ని బాధలు పడుతూంది. అని తనలోతానే బాధపడ్డాడు.

'ఏమైనాసరే ఇక ఆలశ్యం చెయ్యకూడదు' అనుకున్నాడు. రోజాకి ధైర్యం చెప్పాడు. నువ్వు ఎక్కడికీ వెళ్ళవద్దు. ఇక్కడే వుండు. ఇక్కడ నిన్ను ఎవ్వరూ ఏమీ అనరు. ఈ యిల్లు నీది అంటూ అలా చాలా కబుర్లు చెప్పాడు.

'హరిత విషయం' రోజా అనుమానంగా అంది.

'నేను ఇక్కడ వుంటే ఆమె ఏమంటారో!'

"ఎవరూ హరితా! ఈ యిల్లు ఆవిడదేం కాదు. వాళ్ళ పుట్టింటి వాళ్ళు కట్టించి ఇవ్వలేదు. ఈ యిల్లు నాకష్టార్జితం. ఇక్కడ నిన్నువుండనివ్వను అనడానికి ఎవ్వరికీ అధికారం లేదు. ఆ హక్కు అధికారాలు నీకు వున్నాయి ఈ ఇంట్లో. ఈ యిల్లు నీది" అంటున్న అతని కంఠ స్వరం దృఢంగా పలికింది.

రోజా తేలిక మనసుతో గుండె నిండా గాలి పీల్చుకుంది.

"హరిత నిన్ను ఏమైనా అన్నా నువ్వు పట్టించుకోకు. వినకట్టే అక్కడ నుండి వెళ్ళిపో. యిల్లు అంతా హాయిగా తిరుగు. నీకు ఏం కావాలన్నా తెప్పించుకో. ఇంట్లో నౌకర్లు తెచ్చిపెడ్తారు. ఈబీరువాలో డబ్బుపెడ్తాను. నీకు ఎంతకావాలో అంత తీసుకో. నువ్వు ఈ రోజా నుండి హాయిగా, సంతోషంగా వుండాలి. తెలిసిందా !" ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు.

రోజా 'అలాగే' అన్నట్టు తల వూపింది.

"అయితే ఏది ! నవ్వు నవ్వాలి మరి. ఒన్, ట్యూ, త్రీ" అతను అంటుండగా రోజా దుఃఖాన్ని మరిచి నవ్వేసింది.

"ఆ ! అదీ. నువ్వుఎప్పుడూ ఇలాగే వుండాలి" అంటూ తేలికయిన మనసుతో చిరునవ్వు నవ్వాడు.

రోజాకళ్ళు క్రిందకు వాల్చేసింది.

శాస్త్రికి ఫోన్‌చేసి, రోజావుంటున్న యింటికి ఇవ్వవలసిన డబ్బు ఇచ్చేసి యిల్లు ఖాళీచేసేయమని చెప్పాడు.

*   *   *

శాస్త్రి ఆ మర్నాడు ఉదయం యింటికి వచ్చి కృష్ణసుమంత్‌తో ప్రత్యేకంగా మాట్లాడేడు, ఎవరూ వినకుండా.

"ఏమైనా నువ్వు ఆ అమ్మాయిని ఇంట్లోతెచ్చిపెట్టటం బాగోలేదు. అంతా ఏమనుకుంటారు చెప్పు !"

స్నేహితుడి మాటలు వింటూనే

క్రష్ణసుమంత్ ముఖం గంభీరంగా మారి పోయింది.

"నామాటవిని ఆ అమ్మాయికి ఏదైనా ఉద్యోగం చూపించి, దూరంగా పంపించేయ్" నవ్వచెపుతున్నట్టుగా అన్నాడు.

అతను మౌనం వహించాడు, ఫ్రెండ్ మాటలు వింటూ.

మౌనంగావున్న అతను, తన మాటలు తప్పక వింటాడన్న నమ్మకంతో అన్నాడు—

"రోజా యిక్కడవుంటే హరితగారు ఎంత బాధపడతారో ఆలోచించావా!" అంటూ ఇంకా చాలామాటలుచెప్పి నచ్చ చెప్పాలని చూశాడు. రోజాని దూరంగా పంపేసేటట్టు చెయ్యాలనీ, స్నేహితుడికి ఎక్కడ చెడ్డపేరు వస్తుందో అన్న బాధతో శాస్త్రిమాటలు అన్నీ విన్న కృష్ణసుమంత్ చిరునవ్వుతో కొంతసేపు ఆగి, శాంత గంభీరస్వరంతో రోజాకి తనకి పరిచయం అంతా దాచకుండా వివరంగా అతనికి చెప్పేసాడు. "ఈవిషయం ఎక్కడా అనవద్దు. అమ్మా నాన్నకు చెప్పేవరకూ రహస్యంగా వుంచాలి. ఆ తరువాత అందరికీ రోజా విషయం చెప్పేస్తాను" అంటూ వివరించాడు.

అంతావిన్న శాస్త్రి నోరు ఆవులించాడు.

ఇకనేను చెప్పవలసింది ఏమీలేదు. నువ్వు కోరినట్టే ఈ సంగతి రహస్యంగా వుంచుతాను, అని మారుమాట్లాడకుండా వెళ్ళి పోయాడు.

స్నేహితుడు వెళ్ళినవైపు చూస్తూ తనలోతాను నవ్వుకున్నాడు. ఈ రహస్యం ఇప్పట్లో ఎవ్వరికి చెప్పకపోయినా, శాస్త్రికి చెప్పేశాను అనుకున్నాడు మనసులో.

33

ఆరోజు సాయంత్రం ఎక్కడికో పనివుండి వెళ్ళి కృష్ణసుమంత్ వస్తూనే తనతో చాలా ప్యాకెట్లు తీసుకువచ్చాడు. నౌకరిని పిలిచి కారులో ప్యాకెట్లన్నీ తీసుకువెళ్ళి రోజాగదిలో పెట్టమన్నాడు. నౌకర్లు అతను చెప్పినట్టే ఆ ప్యాకెట్లు తీసుకువెళ్ళి రోజాగదిలో పెట్టివచ్చేశారు.

హరిత మనసు ఈర్ష్యాసూయలతో భగ్గుమంది!

తనకంటే ఈయనకి ఆ రోజా ప్రాణానికి ప్రాణం అయిందా! వేరే ఎక్కడో వుంటే అదివేరు. తిన్నగా యింటికే తెచ్చేస్తే ఏ భార్యమనసు ఒప్పుతుంది!

హరిత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. మనసులో బాధ మెలితిరిగిపోతూ ప్రాణంపోతున్నట్టుగా వుంది. గదిలో కూర్చుని హృదయం బ్రద్దలయ్యేలా ఏడ్వసాగింది.

రోజా గదిలోకూర్చుని దిండుగలేబీకి ఎంబ్రాయిడరీ చేస్తోంది. నౌకర్లు ఆ ప్యాకెట్లుతెచ్చి గదిలో టేబుల్‌మీద పెడుతుంటే ఆశ్చర్యంగా చూసింది. ఆ వెనక కృష్ణసుమంత్ గదిలోకివచ్చి, సోఫాలో కూర్చుని కాళ్ళురెండూ టేబుల్‌మీాదకు బారచాపి, ఆమెవైపు నవ్వుతూ చూసి అడిగాడు—

"ఆ ప్యాకెట్లు విప్పిచూశావా?" అని.

"లేదు. ఎవరికి అవన్నీ!" ఆశ్చర్యంగా అడిగింది.

"ఇంకెవరికి. నీకోసమే తీసుకువచ్చాను."


"నాకోసమా!" అంటూ ఇంకా ఆశ్చర్యపోయింది.

"వెళ్ళి ఆప్యాకెట్స్ విప్పిచూడు."

రోజా అతను చెప్పినట్లే ఆప్యాకెట్స్ అన్నీ విప్పిచూసింది. రెండుడజన్ల చీరలు వున్నాయి. వాటిలో ఒక పదిచీరలు బాగా ఖరీదైనవి. మిగతావి ఫుల్‌వాయిల్, ఆర్గండీ వాయిల్ చీరలు. అన్ని ఖరీదయిన చీరలు చూడగానే అంది, "ఇన్నిచీరలు ఎందుకు తెచ్చారు ?"

చిరునవ్వు పెదవులవెనక దాచేసుకుంటూ, కావాలని ముఖం సీరియస్‌గాపెట్టి నుదురు చిట్లించి అన్నాడు—. "నువ్వు మునుపటిలా మామూలు చీరలే కట్టుకుంటావా ? "

"మరి! ఇంకెలాటి చీరలు కట్టుకోవాలి?"



మువ్వల మురళి

"ఇలాటి ఖరీదయిన చీరలు కట్టుకోవాలి" 'తెలిసిందా' అన్నట్టు చిరునవ్వునవ్వాడు.

"బాగుంది. రోజా ఇలాటి ఖరీదయిన చీరలే కట్టుకోవాలి ఏమిటి?"

"మరినువ్వు ఇలా వుంటే నామనసు ఒప్పుతుందా! నువ్వు లాయర్ గారి...!" అంటూ టక్కున మాటలు ఆపేశాడు. నువ్వులాయర్ గారి అన్నమాటలు రోజా చెవులకి పడగానే అలా రెప్పవెయ్యటం మరిచి నిలబడిపోయింది.

పూర్తిగా అతను ఆ మాటలనేస్తే!

ఆ మాట ఎప్పుడు వింటానా అని కదూ ఇన్నాళ్ళూ ఈ బాధలకి ఓర్చుకుని, ఈ అవమానాలు సహిస్తూంది.

ఇప్పటికి అయినా అనకూడదా! ఇక్కడ ఎవరు వున్నారు.

ఆ మాటే అతనిని రోజా తన కళ్ళతోనే అడిగింది.

'ఆపేశారే! ఆవాక్యం పూర్తి చెయ్యలేదే! ఆ మాట వినాలని నా మనసు ఎంత కోరుకుంటోందో మీకు తెలీదు?!'

"ఇక్కడ ఎవరు వున్నారు! ఆ వాక్యం పూర్తిచెయ్యండి" అన్నట్టు దీనంగా,ప్రాధేయపడుతున్నట్టుగా చూసింది.

"ఆ మాటవినాలన్న నీకోరిక నాకుతెలుసు. దానికి ఇంకా టైము వుంది. నీకు చెప్పకపోయినా నేను ఆ ప్రయత్నాలు చేస్తూనే వున్నాను. ఆ మాట పదిమందిలో చెప్పేరోజు వస్తుంది. అంతవరకూ ఓర్పు వహించు."

'నిన్ను బాధ పెడుతున్నందుకు నన్ను క్షమించు' అన్నట్టు తన మనసులో బాధనంతా చూపులతోనే వ్యక్తపరిచాడు.

ఆ చూపులకి అర్థం గ్రహించుకున్న రోజా క్షణంసేపు బాధపడింది, అతనిమనసు నొప్పించానే అని.

వెంటనే అతను మాటమారుస్తూ, జేబులోనుండి కవరుతీసి అందులోనుండి ముత్యాల నెక్లెసు, సన్నగొలుసు, చెవులకి ముత్యాల దుద్దులు, మూడుజతల బంగారు గాజులు తీసి ఆమెకు ఇస్తూ "నీకు నచ్చాయా ?" అడిగాడు.


ఆ వస్తువులు అందుకుంటూ, "ఇప్పుడు ఎందుకు ఇవన్నీ" అంది.

"ఎందుకేమిటి ! నీకు ఈ వస్తువులు ఇవ్వాలనుకున్నాను."

రోజా ఇంకేమి మాట్లాడలేదు. మౌనంగా వూరుకుంది.

హరితకు ఆ యింట్లో వుండటం నరకంలో వున్నట్లు ఉంది. ఎంత వేగంగా ఈ యింట్లో నుండి పారిపోదామా! అనిపిస్తూంది. అన్నయ్యా వాళ్ళు వూరి నుండి ఎప్పుడు వస్తారా! అని ఓర్పుతో ఎదురు చూస్తూంది.

గుడి గోపురంలా తలయెత్తిన కసి, కోపం అలాగే వున్నాయి రోజామీద హరితకు. రోజా రోజుకి ఆమెలో ఈర్ష్య, అసూయ, ద్వేషం, కసి, కోపం పెరిగిపోసాగాయి. ఆమెలో అనుమానం, జడలు విరబోసుకుని తాండవ నృత్యం చెయ్యసాగింది. ఆ తాండవ నృత్య తాకిడికి తట్టుకోలేనట్టు హరిత హృదయం అదిరిపోతూ, శరీరం అంతా కంపించిపోసాగింది.



అనుమానపు జ్వాలలు ఆమెను నిలువెల్లా దహించేయ నారంభించాయి. వాళ్ళ ఇద్దరి మాటలు, నవ్వులూ భరించే శక్తి రోజా రోజుకి ఆమెలో సన్నగిల్లుతూంది. దిగులుతో, మనోవ్యాధితో అలా గదిలోనే కూర్చుండిపోతూంది.

* * *

రోజా కొత్త చీర కట్టుకుని, నెక్లెసు తప్ప మిగతా వస్తువులు వేసుకుని ముస్తాబు అయింది. ఆమెలో దిగులూ, మనోవ్యాధి మాయమయ్యాయి. అవి యిప్పుడు మచ్చుకు కూడా లేవు ఆమెలో! సంతోషంతో, ఉత్సాహంగా ఉండసాగింది.

ఆమెను అలా చూస్తూంటే కృష్ణ సుమంత్ గుండెలు సంతోషంతో పొంగిపోయాయి. ఆమె ఎప్పుడూ అలాగే వుండాలని అతని మనసు కోరుకుంటోంది.

ఆ రోజు రాత్రి అతను మంచం మీద పడుకుంటూంటే, హరిత అక్కడ సోఫాలో కూర్చుంటూ అడిగింది—

"ఈ నాటకాలన్నీ మీకు పెళ్ళికి ముందే వున్నాయా?"

అతను ఒక్కసారి ఆమెవైపు సూటిగా చూసి, మౌనం వహించాడు.

"మిమ్మల్నే, మాట్లాడరే" అంది కోపంగా.

"ఏం మాట్లాడను! నీ మాటలు, నీ వూహాలు కొన్ని క్రోసుల దూరం ముందుకి పరుగెడుతుంటే!" తాపీగా అన్నాడు.

"అంటే! నేను అంత తెలివితక్కువగా ఊహించి, వాగుతున్నాననా మీ వుద్దేశం!" అంది రోషంగా.


"ఏమో! ఆ సంగతి నీకే తెలియాలి. నీ మనసే నీకు వివరించి చెప్పాలి."

"మీ లాయర్ తెలివితేటలు బ్రహ్మాండమైనవి" అంటూ కనుబొమ్మలు పైకి ఎగరేస్తూ, "అని మీరు అనుకుంటున్నారు." అంటూ హేళనగా చూస్తూ అంది— "ఎత్తుగుల్లలో దూరి కూర్చున్నంత మాత్రాన ప్రపంచమే లేదు అనుకోవటం శుద్ధ తెలివి తక్కువ తనం. మీ గురించి ఇప్పటికే చాలా కథలు ప్రచారాల్లో వున్నాయి."

అతను మాట్లాడలేదు.

"ఎందుకు! మా వాళ్ళనీ, నన్నూ మోసం చేసి నా మెడలో తాళి కట్టారు! ఈ తాళిని ఉరిత్రాడు చేసి, నా మెడకు ఎందుకు బిగిం

(44 వ పేజీ చూడండి)



అనారోగ్యాలు అభాగ్యాలు

మీకు విశాలమైన ఛాతీ, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ వాడినారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.

కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద సీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరం లేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.) వెల : **454** (గ్రాములు (1 పౌండు రు. **20/-**) ★ సెబొబాంయిల్ మరియు సెల్ఫో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు) ★ స్కిన్ టిక్సు : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా నుంచును. వెల : రు. **20-00**. క్రిందిచోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎన్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4–4–293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణుమెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : పి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మినీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్నుల లింగప్రసాదరావ్ మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్‌సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు. అనకాపల్లి : కాసుమంచి అప్పలరాజా. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్‌సూర్య నివాస్— 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికిందరాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28, ఎమ్. జి. రోడ్డు, డి. జె. పరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జామ్మా మసీదు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ సుగుణ ఆయుర్వేద అలయం. రేపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, వోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సువిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తరిగొండ మెడికల్స్, 247–బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్ కాలని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో–ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్., రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ వంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : వేడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాస్టియన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మెయిన్ బజార్. పామిడి : ఎన్. సి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాయిదాస్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మనిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. ఆస్ప్రి మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అధికృత విక్రయందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలనగర్, హైదరాబాదు—37, ఫోన్ : 269490.

పైన పేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కేంబ్రిడ్జి రోడ్డు, అలుసూరు, బెంగుళూరు-560 008.

★ వారఫలం ★

3-10-1980 శుక్రవారం మొదలు
9-10-1980 గురువారం వరకు

మేషం:— ముఖ్య గ్రహ మార్పులు సంభవించుట చేత, వ్యాపార, వ్యవహార, వృత్తి ఉద్యోగాలలో, అనుకూల మార్పులుండ గలవు. మీ యభీష్టం నెరవేరనున్నది. వ్యాపార రంగాన మీరు గావించిన మార్పులు, చేర్పులు ఉపయోగదాయకాలే. ప్రతి కార్యానికి ముందు వెనుకలాలోచించి మెలగాలి. స్త్రీలకు: సాహిత్య కళారంగ ఖ్యాతి, ఆదాయం, అభివృద్ధి చెప్పదగియున్నది.

వృషభం:— నగలు కొనగలరు. విలువ గల వస్త్ర సేకరణ గలదు. చేయిజారిన వస్తువులు చిక్కే అవకాశం లేదు. నల్గురిలో అపకీర్తి పాలు కావలసి రావచ్చు. జాగ్రత్తగా, పరుల జోలికి పోకుండా ఉండటం, స్వకార్యాలలో నిమగ్నులు కావటం మంచిదే కదా! భూముల మూలాన, యిండ్ల వలన ఆదాయం చేకూర్చుకోగలరు. స్త్రీలకు: విద్యాభివృద్ధికి, ఉద్యోగావకాశాలకు ఉత్తమ దినం.

మిధునం:— పోయిన వస్తువులు దొరికే మార్గం లేదు. వృత్తిలో అనుకూలత, కళారంగ ఖ్యాతి, వర్తకం యధా విధిగా జరుగుట, పత్రికా గౌరవం సంభవించటం ఈ వార ఫలం. ఎలాగైనా ద్రవ్యాదాయం గలదినం. మీ ప్రతిభ రాణించే అవకాశాలు కూడా ఉన్నాయి. స్త్రీలకు: నూతనోద్యోగ ప్రాప్తి చాలమందికి విషయంలో సంభవం.

కర్కాటకం:— ఉత్తరాల మూలాన అనేక విషయాలు తెలిసికొంటారు. ముఖ్య బంధువులు కూడా యింటికి రావటం జరుగుతుంది. మిత్ర సహాయం లభ్యమని, చాల మందికి చెప్పదగినవారం. సాయంకాలంలోపల ఒకానొక ముఖ్య విషయంలో మీకు అనుకూలత సంభవం. కృషి చేయండి. స్త్రీలకు: క్రీడారంగంలో సాహిత్య కళారంగంలో అనుకూలత, అదృష్టం సమకూడ గలదని చెప్పవగును.

సింహం:— మీ ఆరోగ్యంలో లోపం కనిపిస్తుంది. మీ తాలూకు వస్తువులు పోయేసూచన గలదు. చాలమందికి ప్రయాణ సూచన గలవారం. ప్రయాణం జరిగితే, ఒకానొక ముఖ్య శుభకార్య విషయంలో అనుకూలత ఏర్పడగలదు. స్త్రీలకు: ద్రవ్యాదాయం, సభా గౌరవం, సాంఘిక కార్యానుకూలత సంభవమయ్యే వారం.

కన్య:— మొదటి మూడు దినాలలో జరుగని కార్యం లేదు. కృషిలోపం చేయకండి. చాలమందికి క్రీడారంగానుకూలత, ఉన్నత విద్యానుకూలత అనువైన వారం. గృహంలో చికాకులు చాల మందికి కలవని, శాంతంగా ఉండాలనీ,కించిత్తు ద్రవ్యాదాయం లేక పోలేదని చెప్పదగిన వారం. స్త్రీలకు: సర్వానుకూలత గలదని చెప్పదగినవారం.

తుల:— మీకు కార్య విజయం, ఉద్యోగ లాభం, వృత్తిలో అనుకూలత చెప్పదగిన దినం. మీ ముఖ్య బంధువులలో ఒకానొకరిని ఆదుకోవలసి వస్తుంది. ఒకరి సుఖం కోసంగా మీరు యిబ్బందులకు గురి కావలసి వస్తుంది. తెలివితేటలు రాణించగల దినం. స్త్రీలకు: సాహిత్య కళారంగాలలో నూతనావకాశాలుండగలవు. ఆదాయం గల వారం.

వృశ్చికం:— ఎంత వచ్చినా చాలదే, ఏవో ఖర్చులు వెంటబడుతున్నాయో అనుకోవటం, ఒక సమయంలో వృధా ఖర్చులు, గృహానందానికి వ్యయం చేయుటం కూడా సంభవమే.ఇంటికి వచ్చిన వారిని గౌరవించటం ప్రధాన కార్యంగా భావించగలరు. స్త్రీలకు: విద్యారంగంలో,వృత్తిలో చాలమందికి ఉద్యోగ రీత్యా రాణింపు గలవారం.

ధనుస్సు:— వ్యాపారంలోపం లేదు. వృత్తిలో మార్పు గలదు. దైవ కార్యానుకూలత గలదు. కుటుంబానందంలో లోపం కనిపిస్తుంది. చాల మందికి నూతనోద్యోగ ప్రాప్తి చెప్పదగినవారం. గత వారంకన్నా అన్ని రంగాలలో మేలు కనిపిస్తుంది. స్త్రీలకు : ద్రవ్యాదాయం, సభా గౌరవం ఆరోగ్య లోపం చెప్పదగిన వారం.

మకరం:— ఆలోచనలు ఫలింప నున్నవి. ఆరోగ్యలోపం లేదు. అయినోజా ఏదో విధంగా సమకూడ గలదు. ఆడంబరాలకు వ్యయించేయనున్నారు. అనుకున్న దొకటి, అయినదొకటి అని చాలమందిఅనుకోవటం జరుగుతుంది. ఆటపాటలలో చాలమందికి అనుకూలత గలదు. స్త్రీలకు: అన్ని విధాలా లాభదాయకమైన వారం. ఆర్జనకు అనుకూల వారం.

కుంభం:— కృషి చేయండి. మీ ఆలోచనలు ఫలింప గలవారం. వ్యాపార రంగంలో కలిసివచ్చే వారం. వ్యవహారాలు మధ్య వర్తి ద్వారా పరిష్కారానికి పూనుకోవటం ఎంతైనా మేలు. చిక్కిన అవకాశాలను ఉపయోగించుకోండి. స్త్రీలకు: విద్యా వైజ్ఞానిక రంగాలలో అనుకూలత, కృషి రాణించే గ్రహానుకూలత గలదని చెప్పదగిన వారం.

మీనం:— మిత్ర సహాయం, ఆప్త బంధుసహాయం, పరిచితుల సహాయం, ఇరుగు పొరుగువారి సహాయం గలవారం. ద్రవ్యాదాయం చెప్పదగిన వారం. ఆరోగ్యలోపం లేదు. స్త్రీలకు: విద్యా వినోదాలతో కాలక్షేపం, చాలమందికి ఉద్యోగాభివృద్ధి చెప్పదగిన వారం. కృషిలోపం చేయరాదు గదా!

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

మధ్యాహ్నం మూడుగంటలైంది. ఇంట్లోకి అడుగు పెడుతూ చెమట తుడుచుకున్నారు శ్రీనివాసరావుగారు.

ఉన్న రెండు మంచాల మీదా పెద్ద కొడుకూ, పెద్దకోడలూ పడుకున్నారు. పాపం! అమెరికలో ఇంతగా ఎండ ఉండదుట! ఈ ఎండల్లో వేగిపోతున్నారు.

చిన్నకొడుకూ, చిన్నకోడలూ నేలమీద చాపలు పరుచుకు నిద్రపోతున్నారు. చిన్న కొడుకు 'తీవ్రవాది'. ఎప్పుడూ తీవ్రంగా వాదిస్తూ ఉంటాడు. చిన్నప్పట్నుంచీ, శ్రీనివాసరావుగారు ఔనన్నదల్లా కాదంటూ ఉండేవాడు. ఏ ఎండకా గొడుగు పట్టడం ఇష్టంలేనివాడు. అందుకే చిన్న జీతగాడిగానే ఉండిపోయాడు. కట్నం నయాపైసా తెచ్చుకున్నాడు కాదు. ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

పెద కొడుకు ఎప్పుడూ ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. ఆయన ఔనన్నది అనవసరంగా కాదనేవాడు కాదు. తనకి 'అవసరంలేని' విషయాల్ని ఎప్పుడూ పట్టించుకోలేదు. కావాలనుకున్నదల్లా ఏదో విధంగా సాధించుకొనేవాడు. ఎక్కడెక్కడో తిరిగి రకరకాల స్నేహాలు పెంచుకునేవాడు. ముఖ్యంగా డబ్బు, పలుకుబడీ ఉన్న వాళ్ళ స్నేహాలు...

గార్ని సంపాదించుకున్నాడు. బియ్యే (ఎకనమిక్స్) థర్డ్ క్లాసులో పాసైనప్పటికీ అమెరికా వెళ్ళిపోయాడు.

వెళ్ళి అయిదేళ్ళయ్యాక మళ్ళీ కనిపించాడు... ఏం? అంది. కళ్ళు మూసి తెరిచేసరికి మళ్ళీ వెళ్ళిపోతాడు!

(వెళ్ళిపోతాడనే విచారంలో కూడా మళ్ళీ తన మంచం మీద తను పడుకోవచ్చునని ఆలోచన... నొమ్ముతున్న ఆ ఆలోచనని పూర్తిగా రానియ్యకుండా అణిచేసుకున్నాడాయన.)

నేలమీద పడుకున్న వాళ్ళని దాటుకుంటూ, మంచాలకి తగలకుండా వంటింటి గుమ్మం దాటి, పెరటి గుమ్మం దగ్గర నిలబడిపోయి పెరట్లోకి తొంగి చూశారు, శ్రీనివాసరావుగారు.

పిల్లలిద్దరూ పెరట్లో ఆడుకుంటున్నారు. పెద్దవాడి చిన్నకొడుకు భాస్కరం, చిన్నవాడి కొడుకు సూరిగాడూ...ఇద్దరూ దాదాపు సమవయస్కులు. భాస్కరం ఎనిమిదేళ్ళవాడూ, సూరిగాడు ఏడేళ్ళవాడూ!

పెద్దవాడి పెద్దకొడుకు 'గొప్ప తాతగారింటి' దగ్గర ఉండిపోయాడు.

"నేనూ, మా నాన్నగారూ ఎంత చెప్పినా విన్నాడు కాదు. నాన్నగారి ఏర్‌కండిషన్డ్ గది విడిచి రావడం లేదు వాడు... ఈ ఎండలకి భయపడి పోతున్నాడు" అంది పెద్దకోడలు

"పోనిండి వదినా! మీరేనా ఈ ఎం అనే దరిద్రానికే భయపడిపోకుండా వచ్చార అదేంత కాదు!" అన్నాడు చిన్నవాడు.

'నీకోసం వొచ్చేరేంటి వెధవా? నాకోసం వచ్చేరు.' అనుకున్నారు శ్రీనివాసరావుగా మనసులోనే. పెద్ద మనవడు గొప్ప తా గారింటి దగ్గరుండి పోవడం ఆయన మ





వంటలు

పైనాపిల్ పులావు

కావలసిన వస్తువులు : పైనాపిల్ (అనాస పనస పండు) 1, పులావు బియ్యం 2 కప్పులు, ఉల్లిపాయలు (పెద్దవి) 4, జీడిపప్పు 100 గ్రా, కిస్‌మిస్ 25 గ్రా, బ్రెడ్ 1 (చిన్నది), అల్లం చిన్నముక్క, మిరపకాయలు 6, లవంగాలు 2, వెల్లుల్లి 4, కొత్తిమిర కొంచెం, కరివేపాకు కొంచెం, పులావు ఆకు 1, దాల్చినచెక్క కొంచెం, యాలకలు 2, కారంగుండ ఒక చెంచా, పసుపు చిటికెడు, గరంమసాలా పొడి రెండు చెంచాలు, ఉప్పు తగినంత, నూనె తగినంత (లేక నెయ్యి).

తయారుచేయు విధానము : ముందుగా పైనాపిల్, బ్రెడ్ చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఉల్లిపాయలు ముక్కలుగా తరుక్కొని, సగం ఉల్లిపాయ ముక్కలు, మిరపకాయలు, అల్లం, వెల్లుల్లి, గరం మసాలా పొడివేసి రుబ్బుకోవాలి. బియ్యం కడిగి వేరుగా ఉంచుకోవాలి. మిగతా ఉల్లిపాయలు నూనెలో ఎర్రగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు వేగేకా, యాలకులు, లవంగాలు, దాల్చినచెక్క పులావు ఆకు వేసి కాసేపు ఉంచి పొయ్యిమీంచి తీసి ఉంచుకోవాలి. ఈ వేగిన ఉల్లి, యాలకులు, లవంగాలు, మొ. మిశ్రమానికి నీటిలో నానిన బియ్యం, పసుపు, కారం గుండ వేసి బాగా వేగనివ్వాలి. తరువాత ఈ మిశ్రమాన్ని కుక్కర్‌లో ఉడికించాలి. తరవాత వేరే పాత్రలో కొంచెం నూనెవేసి బ్రెడ్ ముక్కలు ఎర్రగా వేగనివ్వాలి. తరవాత జీడిపప్పు వేసి ఎర్రగా వేగనివ్వాలి. ఈ బ్రెడ్, జీడిపప్పు మిశ్రమానికి పైనాపిల్ ముక్కలు కలిపి కాసేపు వేయించాలి. తరవాత రుబ్బిఉంచుకున్న గరంమసాలా ముద్ద వేసి కలిపి బాగా వేగనివ్వాలి బాగా ముద్దగా అయ్యాక కిస్‌మిస్ వేసి, అన్నం వేసి బాగా కలిపి, సన్నసెగ మీద కాసేపు ఉంచాలి.

పి. శోభ

నుకి కొంచెం కష్టంగానే తోచినా, 'ఎండలు మండిపోతున్నాయి' అని సమాధాన పడ్డాడు.

చిన్నకొడుకు ఫేన్ కొన్నాడు కాని, ఏర్ కండిషనర్ కొనే స్తోమత లేదు. "పెద్దవాడికున్న తెలివి తేటలు వాడికి లేవు" అనుకుంటూ ఉంటాడాయన, తరుచుగా.

"నాకూ తెలివి తేటలుండీ నేనూ అమెరికా వెళిపోతే నువ్వెక్కడుందువు నాన్నా?" అంటాడు చిన్నవాడు అప్పుడప్పుడు.

"అవును. నువ్వు అమెరికా వెళ్లడం మానేసి నన్ను ఉద్ధరిస్తున్నావు" – ధుమ ధుమ లాడుతూ కసురుకుంటాడాయన.

పెరట్లోకి మరోసారి తొంగిచూసారు శ్రీనివాసరావుగారు. పిల్లలు క్రికెట్ ఆడుకుంటున్నారు. భాస్కరం బంతి విసురుతుంటే, సూరిగాడు బేటింగ్ చేస్తున్నాడు. సూరిగాడికి తను కనపడడు. భాస్కరానికి కనిపిస్తాడు. భాస్కరం దృష్టిని ఆకర్షించాలని చెయ్యి ఊపేరాయన. వాడు చూడ లేదు.

అమెరికా నించి వచ్చినా, సూరిగాడితో వెంటనే దోస్తీ కలిపేసేడు భాస్కరం. అమ్మ దగ్గర మంచంమీద కాకుండా సూరిగాడితో చాపమీద పడుకుంటానంటాడు. రోజా వాడికి, వాళమ్మకీ అదో పేచీ!

తాతయ్యా

"ఏం ఖర్మ బాబూ" అంటూ మొగుడి వేపు కోపంగా చూస్తుంది.

భాస్కరానికి నచ్చచెప్పడానికి శ్రీనివాసరావుగారు శాయశక్తులా ప్రయత్నిస్తారు. వాడు వినడు.

శ్రీనివాసరావుగారికి ఏం చెయ్యాలో తోచలేదు. భాస్కరాన్ని గట్టిగా పిలుస్తే వాడితోపాటు సూరిగాడు కూడా వచ్చేస్తాడు వంటింట్లో నించుని పెరట్లోకి మెడచాచి తొంగి చూస్తూ, భాస్కరం దృష్టిని ఆకర్షించాలని ఆరాటంగా ప్రయత్నిస్తున్నారు.

కొంతసేపటికి బంతిఎగిరొచ్చి వంటింటి దగ్గరగా పడింది. బంతి తీసుకోడానికి పరిగెట్టుకొచ్చాడు భాస్కరం.

"భాస్కరా!... ఇదిగో, ఇందా!" రహస్యం చెప్తున్నట్టు, గుసగుస లాడుతూ పిలిచారు శ్రీనివాసరావుగారు.

భాస్కరం బంతి తీసుకుని, "ఏంటి తాతయ్యా?" అంటూ వచ్చాడు.

"అరవకు" అంటూ, భాస్కరం చేతిలో ఒక 'కేడ్‌బరి చాక్‌లెట్' పెట్టి, "నువ్వొక్కడివే తిను! ఇక్కడే తినేసి వెళ్లు..." అన్నారు శ్రీనివాసరావుగారు, గుసగుసలాడుతూనే!

చాక్‌లెట్ తీసుకుని, శ్రీనివాసరావుగారి వేపు అదోలాగ చూసి పారిపోయాడు భాస్కరం.

పారిపోతున్న భాస్కరం వెనక "ఒరే, ఒరే!" అని పిలుస్తూ, వంటింట్లో దవ రిదో అరికిడి విని అటు చూసారు శ్రీనివాసరావుగారు.

అప్పుడే నిద్రలేచి వంటింట్లో కొచ్చిన చిన్న కోడలు జరిగిందంతా చూసింది.

తలొంచుకుని ఆవిడవేపు కోపంగా చూస్తూ, పెద్ద పెద్ద అంగలేసుకుంటూ ఆవిడ్ని దాటి వంటింట్లోంచి వెళిపోయారాయన.


పెరట్లోకి అడుగు పెట్టిన చిన్న కోడలికి కనిపించిన దృశ్యం...

చాక్లెట్‌ని విరిచి సూరిగాడికి ఒక్క ముక్క ఇస్తూ, "తాత తెచ్చాడురా!" అంటున్నాడు భాస్కర్ అలవాటులేని తెలుగులో.

'డు' అనకూడదు, 'రు' అనాలి!' అంటున్నాడు సూరిగాడు చాక్లెట్ నవుల్తూ!


అది విన్న చిన్నకోడలికి ముందు నవ్వొచ్చింది. తరవాత తరాల గురించీ, అంతరాల గురించీ ఏదో గంభీరమైన ఆలోచనలొచ్చి, మావగారి తరం 'విషం' తమ పిల్లల తరం మీద 'విరిగిపోయిందని'పించి, ఆవిడ మొహం ఆశగా వెలిగింది.

పోస్ట్‌మన్ మీరు కోరే ఒకేవంట సాధనం.



మంచి అలవాటు, ఆరోగ్యమైన అలవాటు

పోస్ట్‌మన్, అతి స్వచ్ఛమైన రిఫైన్డ్ వేరుశనగనూనె, ఎంతో ఆరోగ్యమైనది. ఎందుకంటే, దీనిలో నెయ్యి, వనస్పతిలవలెగాక, రక్తంలో కొలెస్ట్రాల్ లెవెల్‌ను ఎక్కువ చేసే శాట్యురేటెడ్ క్రొవ్వులు తక్కువగా ఉంటాయి. పోస్ట్‌మన్ రుచి, వాసనలేనిది, అందువలన మీ శాకపాకాలు సహజరుచితో తయారయి, తేలిగ్గాను, రుచిగాను ఉంటాయి. పోస్ట్‌మన్ మళ్ళీ వాడవచ్చును, అందువల్ల మరింత పొదుపు. అందుకే చాలా మంది గృహిణులు పోస్ట్‌మన్‌ను ఒక్కదానినే వంట సాధనంగా వమ్ముతున్నారు. పోస్ట్‌మన్—అత్యుత్తమ వంటసాధకాల అసలు రహస్యం తెలిసిన సంస్థమంచి



వంటి, వేపుడు లేక బాగా వేపుళ్ళకోసం


పోస్ట్‌మన్

ఆరోగ్యమైన సర్వ ప్రయోజక వంట సాధనం.

అహమ్మద్ మిల్స్ బొంబాయి, కలకత్తా, న్యూ ఢిల్లీ, బెంగుళూరు, అహమ్మదాబాదు.

OBM-4638 TL

ఇప్పుడే వెలువడింది!



"ది పోస్ట్‌మన్ కుక్ బుక్." 150 విధములుగ నోరూరించే పిండివంటలు మరియు తీపి పదార్థములు (డిసర్ట్స్)— శాకాహార, మాంసాహార వంటలు, రంగు రంగులలో, మనోహరంగా చిత్రింపబడినవి. వెల : రూ. 40/— అన్ని పుస్తకాల దుకాణాలలో దొరుకును. లేక రూ. 45/— మనియార్డరు చేసినచో (దీనిలోని రూ. 5/— పాకింగ్ మరియు ఫార్వర్డింగ్ కోసం) పంపబడుతుంది. ఈ క్రింది చిరునామాకు వ్రాయండి. అహమ్మద్ మిల్స్, సీతారాం బిల్డింగ్, పాల్టన్ రోడ్, బొంబాయి 400 002

డాక్టరు సలహాలు

— డా॥ కె. వెంకటేశ్వరరావు

డబ్ల్యు. ఎస్. వి. — పెద్దాపురం

నా వయస్సు 25 సం.లు. సంవత్సరం క్రితం పెళ్లి అయింది. నాకు 2న్నర నెలల గర్భం పోయింది. ఇదే మొదటి గర్భం. ఈ విధంగా ఎందుకు జరుగుతుంది? ఇది గ్రహణ ప్రభావమనికొందరంటున్నారు. నమ్మవచ్చునా? గ్రహణం మూలంగా ఆలాజరుగుతుందా?

గర్భం పోవటానికి చాలా కారణాలు ఉన్నాయి. తల్లి శారీరిక, మానసిక పరిస్థితి, శిశువులో ఏర్పడగల కొన్నిలోపాలు, మొదలయినవి కొన్ని ముఖ్య కారణాలు. మొదటి మూడునెలలో తల్లికి ఏర్పడగల కొన్ని రోగాలవల్ల అబార్షన్ జరగటం సహజం. కొన్ని సందర్భాలలో బహిర్గతంగా ఏ కారణమూ కనబడకుండానే అబార్షన్ జరుగవచ్చును.

గ్రహణం రావటానికీ అబార్షన్‌కీ ఏ మాత్రం సంబంధం లేదు.

బి. ఏ. ఎస్. — సికింద్రాబాద్

'సిఫిలిస్' అనే వ్యాధి ఒకరికి వచ్చినచో దాని గుణాలు ఎలా ఉంటాయి? దాని నివారణకు వాడవలసిన మందులు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపవలసినదిగా కోరుతున్నాను.

మొదటి దశలో జననేంద్రియంలో ఒకే ఒక పుండు ఏర్పడుతుంది. వెంటనే గజ్జలలోని లింఫ్ గ్లాండ్స్ వాయటం జరుగుతుంది.

రెండవ దశలో శరీరం అంతా దద్దుర్లు, పొడలు రావటం జరుగుతుంది.

మూడవ దశలో మెదడు, హృదయము, రక్తనాళాలు మొదలయినవి ఈరోగం వల్ల చెడిపోతాయి.

ఈ రోగానికి "లాంగ్ యాక్టింగ్ పెనిసిలిన్' వైద్యులసలహా ప్రకారం తగిన మోతాదులో "టెస్ట్ డోస్ వేయించికొన్న అనంతరం వాడవలసి ఉంటుంది.

సి. హెచ్. ఎమ్. — కాకినాడ

ప్లాస్టిక్ సర్జరీచేసే ప్రదేశాలు మన ఆంధ్రలో ఎక్కడఉన్నాయి? నాముక్కు అందముగా ఉండదు. ప్లాస్టిక్ సర్జరీ మూలంగా మనకు నచ్చిన విధంగా చేయవచ్చని విన్నాను. నిజమేనా?

గుంటూరు, విశాఖపట్నం, హైదరాబాదు మొదలయిన కేంద్రాలలో ప్లాస్టిక్‌సర్జరీ చేసే ఏర్పాట్లు ఉన్నాయి. ఆయా కేంద్రాలలోని మెడికల్ కాలేజీలలో సర్జరీ డిపార్టుమెంటు క్రింద ఈ విభాగం ఉంటుంది.

ప్లాస్టిక్ సర్జరీ వల్ల క్రమంగా లేని భాగాలను సరి చేయవచ్చని వినటం నిజమే!

జి. వి. ఆర్. — భీమడోలు

నా వయసు 19 సం.లు. నాకు సంవత్సరము క్రితం రక్తపు విరోచనాలు వచ్చి 20 రోజులకు పూర్తిగా తగ్గినవి. తరువాతఅరుగుదలలో మార్పు వచ్చినది. ఎన్ని మందులు వాడినా ప్రయోజనము కనిపించలేదు. నేను తీసుకొనే ఆహారం అరగకపోవటానికి కారణము ఏమిటి?

రక్త విరేచనాలు అవటానికిగల కారణాలను కనుగొనవలసి ఉంటుంది. రెండు, మూడుసార్లు [వారానికోసారిగా] మల పరీక్ష చేయించుకొంటే ఇలా రావటానికి "అమీబియాసిస్ ఒక కారణమా? కాదా అని తెలుస్తుంది. ఒక వేళ అమీబియాసిస్ కాదని తేలినా ఇతర క్రిములు ఉన్నా తెలుస్తుంది.

ఈ ఫలితాలననుసరించి వైద్యుల సలహాప్రకారం మందులు వాడితే ఫలితం కనిపించవచ్చును. లివరు మందగించినా, జీర్ణకోశంలో ఇతరరోగాలు ఉన్నా, ఆహారం సరిగా లేకపోయినా జీర్ణంఅవటం కష్టం.

కె. జి. ఎస్. — కుప్పం

'హిస్టీరియా' అంటే ఏమిటి? ఈ రకమైన రోగం ఎక్కువగా యవ్వనంలో ఉన్నవారికే వస్తుందంటారు. ఇదిఎంత వరకూ నిజం? అసలు హిస్టీరియా ఏ కారణాలవల్ల మనుష్యులకు వస్తుంది?

జీవితంలో ఎన్నో కోర్కెలను పెంచుకొని, అవి తీరకపోవటం వల్ల ఏర్పడే మానసికసంఘర్షణ బహిర్గతమయిన సమయాలలో "హిస్టీరియా అనే రోగం రావటం జరుగుతుంది. చేతులు,కాళ్ళు తన్నుకోవటం, "మూర్ఛ మొదలయినవి రావటం ఈ "రోగ లక్షణాలు. కోరికలనేవి తీరక పోవటం వల్ల ఈ రోగం ఆ దశలో ఎక్కువగా కనబడుతుంది.

ఇక పోతే కారణాలు పైనే చెప్పానుగా!


వి. కె. బి. — రాజమండ్రి

నాకు తరచుగా గొంతుక ఎర్రగా ఉండుట, గుటక వేస్తే మింగుడు పడకుండుట వంటివివస్తూ ఉంటాయి. డాక్టరుని సంప్రదిస్తే గొంతులో ఇన్‌ఫెక్షన్ మాత్రమే అని చెప్పారు. ఇది వచ్చుటకు కారణాలు, దాని నివారణకు ఏమి చేయవలయునో తెలుపగోరుతాను!

ఫెరింజైటిస్ అనే గొంతు వాపు రావటానికి సూక్ష్మ క్రిములచే కలుషితమైన నీరు త్రాగడం, ఆహారంలో సూక్ష్మ క్రిములు ఉండటం, చిగుళ్ళు దంతముల వేళ్లలో చీము చేరివుంటం, కొన్ని ముఖ్య కారణాలవుతాయి.

ఆ వాపు రావటం వల్ల మింగినప్పుడు నెప్పి ఏర్పడటం జరుగుతుంది.

తరచూ ఉప్పు నీటితో నోరు, గొంతు పుక్కిలించటం, పరిశుభ్రమైన నీటిని [మరపోసి, కాచి, చల్లారిన నీటిని] మాత్రమే త్రాగటం, ఇన్‌ఫెక్షన్ ఏర్పడినప్పుడు వైద్యుల సలహా మేరకు యాంటీబయాటిక్ మందులు వాడటం మంచిది.


ఎక్కువ పొదుపు మరియు తెలుపు కావాలంటే
సబ్బుల మాట మరవండి, తెండి
సూపర్ 777 డిటర్జెంట్ బార్
* సబ్బుకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది, ఎక్కువ పొదుపునిచ్చునది!
* ఆప్టికల్ వైటనర్ తో కూడినది!!
ప్రపంచపు నం.1
డిటర్జెంట్
ఉతికే బార్
సూపర్ 777
మురికికి ముప్పు,
మెరుపుల
తెలుపు
SWASTIK
SUPER
777
detergent washing bar
Shilpi DM 13A/80 Tel.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ముదునూరి జగన్నాథరాజు :

తెలుగు జాతిలో పెక్కు చెడుగులతో పాటు చెదురుగా మంచికూడా కొంత ఉంది. ఆ మంచిలో ఒకటి మెట్టినచోటి మనుష్యులతో మమత పెంచు కొని, వారితో తాదాత్మ్యం పొంది అభ్యుదయానికి పాటు పడడం, తన విశిష్టతను రక్షించుకుంటూ మర్యాదతో మనుగడ సాగించడమూను. దీనికి మహోజ్జ్వలమైనతార్కాణం తమిళనాడులో చిట్ట చివరి రాజపాళయంలో స్థిరపడిన తెలుగు క్షత్రియ వంశాలు. ఈ వంశాలవారు కృష్ణదేవరాయల కాలంలో ముఖ్యంగా విశ్వనాథ నాయకుని కాలంలో గుంటూరు సీమనుంచి తమిళనాడుకు వలస వెళ్లారు. రామనాథపురం జిల్లాలో ఒక పట్టణం నిర్మించుకొన్నారు. దానికిరాజపాళయంఅని నామకరణం చేసుకొన్నారు. ప్రాంతీయ భాషా సంస్కృతులను స్వీయం చేసుకొన్న మాతృభాష అయిన తెనుగును, తరతరాలుగా జీర్ణించుకొన్న తెలుగు సంస్కృతిని విస్మరించక రక్షించుకుంటున్నారు.తెలుగు తియ్యదనాన్ని తమిళులకు అందిస్తూ, తమిళతంగాన్ని తెలుగు వారికి తెలియ జేస్తూ ఆదాన ప్రదానాలు సాగిస్తున్నారు. ఈ రాజవంశీయులుఉత్సాహవంతులు. పౌరుషంతో పాటుపడుతూ ప్రగతి పథంలో పయనిస్తున్నారు. వారిలో ఒకరైన పూసపాటి కుమారస్వామి రాజా ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ వంశానికి చెందిన ముదునూరిశాఖలో శ్రీ గురుస్వామిరాజా ఒకరు. ఈయన స్వాతంత్ర్య సంగ్రామ వీరులలో ఒకరు. స్వాతంత్ర్య యోధులకిచ్చిన భూమిని కూడా స్వీకరించనొల్లని త్యాగధనులు. ఆయన కనిష్ఠపుత్రులు ముదునూరి జగన్నాథరాజు. స్వయం కృషితో పెక్కు భాషలలో ఆయన సంపాదించిన పాండిత్యాన్ని పరికిస్తే ఎవరైనా ముక్కుమీద వేలు వేసుకుంటారు. ఆయన తెలుగు, తమిళ, మలయాళ, కన్నడాలలో చిక్కని, చక్కని కవిత చెప్పారు. విమర్శలు వెలయించారు. ప్రాకృతంలోని గాథా సప్తశతిని తమిళీకరించారు. జగన్నాథరాజు రచయిత మాత్రమేకాక, వ్యవస్థాపకులు. ఈయనకు తల్లిబాస తెలుగు, ప్రాంతీయ భాష అయిన తమిళం రెండూ రెండుకన్నులు గనుక తెలుగు విద్యాలయం 1965లోస్థాపించి సేవచేస్తున్నారు. తమిళ సాహిత్యాభివృద్ధికై తమిళ ప్రాచీన కావ్యమైన మణి మేఖలై పేర మణిమేఖలై మన్ర అనేసంస్థను 1958లో స్థాపించారు. ఇవి రెండూ మూడు పూవులు ఆరవై కాయలుగానికసిస్తున్నాయి. ముఖ్యంగా మణిమేఖలై మన్రం తమిళనాడులో పేరెన్నికగన్న సంస్థగా రూపొందింది. సుబ్బరాజు తత్త్వశాస్త్రాన్ని, ముఖ్యంగా జైనతత్త్వశాస్త్రాన్ని అధ్యయనం చేశారు. కందుకూరి వీరేశలింగం రచనలతో ప్రభావితులైన సంఘ సంస్కర్త, సాహిత్య తత్త్వశాస్త్రాలు మేళవించి, విశ్వకల్యాణం సాధించాలనే బావుకుడు. కనుకనే ద్రావిడభాషా సాహిత్యం ఆదాన ప్రదానాలతో భావసమైక్యం కలిగించాలనే పాటుపడుతున్నారు. నిరాడంబర జీవితం, ప్రేమ హృదయం, నిరంతర సాహిత్య, తత్త్వశాస్త్ర పరిశీలనం ఆయన ప్రధాన లక్షణాలు. ఆయన తమిళంలో మంచివక్త. కనుకనే తమిళనాడులో పెక్కు సన్మానాలు, బహుభాషా ప్రవీణ బిరుదం పొందారు. తమిళంలో చిలంబిల్ చిరుపిళ్లై (అందెల రవళి) అనే విమర్శ గ్రంథం, కర్పనై పొయ్గై (కల్పనా ప్రోదిమ), దర్శనం అనే కావ్యాలూ, కన్యాశుల్కం, మాలపల్లి (పట్టిచ్చేరి) అను వాదాలూ, తెలుగులో ప్రాచీన సంఘ సాహిత్యానికి చెందిన శైలగీతం, ముత్యాలహారం, మలయాళంలో ముత్తొళ్లాయిరం మున్నగునవి ప్రచురితమయాయి. సంస్కృతం నుంచి నాగానందం మున్నగునవి, ప్రాకృతం నుంచి గాదాసప్తశతి, కన్నడం నుంచి శివశరణ వచనగళు, మరెన్నింటినో తమిళీకరించారు. సాహిత్యంలో గుబాళింపులాగే జీవికలో గుబాళింపు ఏలక్కుల వ్యవసాయం. పొట్టి శ్రీరాములు, ప్రభాకర్‌జీ వంటి వారు పదిమంది ఉంటే ప్రపంచంలోనే నవసమాజ నిర్మాణం చేయగలనని గాంధిజీ అనేవారు. సుబ్బరాజు వంటివారు నలుగురు నాలుగుస్తంభాలలాగ నిలబడితే ఆయన ఆశించిన భావసమైక్య విశ్వశాంతులు నెలకొంటాయనడంలో సందేహంలేదు.

హిందీ నేర్వడం తప్పనిసరి :

వర్తమాన రాజకీయాలలో చురుకుగా పాల్గొన దలచినవారు హిందీ భాషను నేర్వక తప్పదని, జాతీయులను ఏకం చేయడంలో హిందీ విశేషంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర గ్రామాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వరకాల శేషావతారం ఆగస్టు 20న దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ ... ఎక్స్‌టెన్షన్ జనరల్ మేనేజర్ శ్రీ హనుమాన్ ప్రసాద్ తమ ప్రసంగంలో హిందీ భాషాభ్యాసావశ్యకతను నొక్కి చెప్పారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ కార్యదర్శి శ్రీ సి.హెచ్. సుబ్రహ్మణ్యం ఈ సంవత్సరం 85 వేల మంది వివిధ హిందీ పరీక్షలకు కూర్చున్నారని తెలిపారు. పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి మంత్రి శ్రీ శేషావతారం యోగ్యతా పత్రాలు అందజేశారు. హిందీ ప్రేమీ మండలి కార్యదర్శి శ్రీ రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపశ్రుతి :

నౌబత్‌పహాడ్ వివాదం ఎలా వుంది? అని ఒక పెద్ద మనిషి అడిగాడు నన్ను. మావూరిలో ఒకాయన ఉండేవారు. వూరిలో ఎవరు గుట్టుకున్నా మన్నా తాను వారసుణ్నని దావా వేసే వాడు. అసలు వారసులు ఈ కోర్టు పక్షితో పేచీ ఎందుకని రాజీ పడేవారు దుర్బలులయితే. బలవంతులైతే కోర్టులో తను వారసత్వం నిరూపణకు ప్రయత్నించే వారు—అన్నారొకరు మా సంభాషణ వింటూ.




మీలాంటి
మగవానికి
తృప్తినిచ్చేది-చార్మినార్!
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO LTD
10 CIGARETTES



(గత సంచిక తరువాయి)

కొంతమందితో స్నేహం ఎంత కలుపుకుందామన్నా పెరగదు. మరి కొంతమందితో మనకు తెలియకుండానే, ఉన్నత శిఖరాల్ని అందుకునేలా ఎదుగుతుంది. స్నేహం లతలా మనకు తెలియకుండానే పెనవేసుకోవాలిగాని, అంటుతొక్కిన మొక్కలా బలవంతాన పెంచాలంటే కుదరదు. రాణి, దీపతో స్నేహం చేద్దామనే ఆశతోనే వచ్చేది చాలాసార్లు. దీప కాపిల్లలో గడుసుతనం కంటే అమాయకత్వమే ఎక్కువ కన్పించేది. అయితే ఆ అమాయకత్వంతోనే

ప్రేమతీర్థం

దీపని చాలా ప్రశ్నలడిగి విసిగించేది. దీప నుండి ఏదో తెలుసుకోవాలన్న కుతూహలం కన్పించేది. అందుకని దీప ఆమెతో ఎక్కువ కల్పించుకుని మాట్లాడేది కాదు. సాధ్యమైనంతవరకు దూరంగా వుంచేది. రాణీపై వాళ్ళ పెద్దవాళ్ళ ప్రభావం ఎక్కువేమో అన్పించేది దీపకు! ''మా అమ్మ చెప్పింది, అక్కడ మీ దేశంలో చాలా పెద్ద హాస్పటల్స్ వుంటాయట కదా? మరి ఇంతదూరం ఎందుకొచ్చావ్!'' అని అడిగేసింది ఒకరోజు.

దీపకెలా తప్పించుకోవాలో తెలియలేదు. ఆ పిల్ల వాడుస్తున్న మాటలకు చికాకు వేసింది. ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా దీపకు 'గ్లోరియా' గుర్తువచ్చేది. గ్లోరియా తమ యపార్ట్‌మెంట్‌కి ఎదురుగా వుండేది. హాస్పటల్‌లో నర్స్‌గా పని చేస్తుండేది. వయసు తన వయసే అయినా అమాయకత్వంతో, మెత్తని స్నేహ పూర్వకమయిన చూపులతో తన చెల్లెల్లా వుండేది... ఆ అమ్మాయికి ఇండియన్స్ అంటే చాలా ఇష్టం.

''దీపా! నేను పెళ్ళిచేసుకుంటే ఇండియన్నే పెళ్ళిచేసుకుంటాను. మీ వాళ్ళకైతే వివాహబంధం మీద చక్కని అభిప్రాయాలున్నాయి కదా... ఒప్పుడు నేను కూడా మీలాగా పొడవైన చీరలు కట్టాలేమో కదూ...'' అంటూ ఆమె చెప్పే అమాయకమైన కబుర్లు హాయిగా వుండేవి వినటానికి. గ్లోరియా మిగతా ఆడపిల్లల్లా, 'డేట్స్' కెళ్ళేది కాదు. ఒకసారి తను నవ్వుతూ — 'అదేం' అని అడిగితే,

''అవన్నీ నాకు ఇష్టంలేదు దీపా! అన్నీ పెళ్లి అయ్యాక అతనితోనే'' అంటూ నవ్వేసేది.

''ఏం మాట్లడవేం!'' అంది రాణి రెట్టింపుగా.

''ఏమిటి?'' అంది ఉలిక్కిపడి దీప.

''దీపా — ఈ కూర చంద్రానికి చాలా ఇష్టం. వెళ్లి ఇచ్చిరామ్మా!'' శారదమ్మ ఆ నెపంతో దీపని పంపిచేయాలన్న ఉద్దేశ్యంతో అంది.

దీప సహజంగా చంద్రం ఇంటికి వెళ్ళదు. అతను ఏనాడు రమ్మని పిలవలేదు. కాని రాణి బారినుండి తప్పించుకోవాలంటే మరో మార్గంలేదు.

'అలాగే!' అంటూ గిన్నె తీసుకొని బయటకొచ్చింది.

వీధిగేటు తెరుస్తూనే విశాలంగా వున్న పెరుడు, పూల మొక్కలతో, కూర పాదులతో దీపకు స్వాగతం చెబుతున్నట్లున్నాయి. పాదులు తడిసి మెత్తగా ఎండకి మెరుస్తున్నాయి. ముందు చిన్న 'పోర్టికో' నుంచి లోపలికి అడుగు పెట్టింది. విశాలమైన ఆ గదిలో చక్కని సోఫా సెట్, రెండు మూలల్లో ఇత్తడి కుందెల్లో కమ్మని వాసనలు వెదజల్లుతున్న పూలు, గోడలకు లేత నీలంరంగు చక్కని పెయింటింగ్స్, కిటికీలకు, వాకిళ్ళకు పూల కర్టెన్స్ పొందిగ్గా వున్న ఆ ఇంటి అలంకరణ చూస్తూనే దీప ఆశ్చర్యపోయింది. ఈ పల్లెటూర్లో పుట్టి పెరిగిన ఈ వ్యక్తికి ఇల్లు అలంకరించుకోవాలని కూడా ఎలా తెలిసిందో... ఇంతకు చంద్రం ఎక్కడున్నట్లు అనుకుంటూ, నాలుగడుగులు వేసి కర్టెన్ తీసి లోపలకు చూసింది.

'అది బెడ్‌రూమ్' అన్నట్లు అందులో వేసివున్న డబుల్ కాట్ మంచం, ఎర్రని తివాసి చెబుతున్నాయి. చంద్రం తలగడకు జారిగిలపడి, పెద్ద ఆల్బమ్ ఒడిలో వుంచుకొని శూన్యంలోకి చూస్తున్నాడు. దీప చేతిలో వున్న కర్టెన్ అలాగే జారవిడిచి మెల్లగా ఇవతలకు వచ్చేసింది.

ఆ చిన్న సవ్వడి అతని ఆలోచనలను చెదరగొట్టిందేమో, వెంటనే ఉలిక్కిపడి 'ఎవరూ' అంటూ బయటకు వచ్చాడు. క్షణంసేపు దీపని చూడగానే కనుబొమలు ముడిపడి, మళ్ళీ ప్రశాంతంగా నవ్వాడు!

దీప హఠాత్తుగా స్పృహ వచ్చినదానిలా చెయ్యి ముందుకు జాపి, ''కూర... కూర ఇమ్మంది పెద్దమ్మ మీకు'' ఖంగారుగా అంది.

''మీచేత ఎందుకు పంపారు?''

''అలా అనకపోతే, నువ్వెందుకు వచ్చావ్ అనమ్మగా!'' దీప సీరియస్‌గా చూస్తూ అంది.

చంద్రం ఫక్కుని నవ్వి ''సరే, అలాగే అంటాననుకోండి ఏం చెబుతారు?''

''బుద్ధిలేక వచ్చాను... ఇంకెప్పుడు రాను'' అంటూ వెనక్కు తిరిగింది.

''అరె! వుండు దీపా.'' అంటూ ఆమె చెయ్యి పట్టుకొని ఏదో తప్పు చేసినవాడిలా వదిలేసాడు. ''సారీ, నేను వెళ్ళమనలేదు... ఇన్నాళ్ళు నిమ్మల్ని పిలవలేదంటే, నేనొక మర్యాద తెలియని వాడిననుకున్నారు కదూ! ఈ పల్లెటూరి సంగతి నీకు తెలియదు.

జరిగిన కథ—2: పెళ్ళి కాకుండనే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భానుమతి, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్ట్‌కి వెళ్లి దీపను తీసుకు వస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్ళు ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు. చంద్రం ప్రతీనెలా దీపను తీసుకెళ్ళి విజయవాడలోని లేడీ డాక్టర్‌కు చూపించి తీసుకు వస్తుంటాడు. తనకు పుట్టబోయేబిడ్డను ఏ అనాధాశ్రమంలోనో జేర్పించి, తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోతానని చెప్పిన దీపను చూసి నివ్వెరపోతాడు చంద్రం.

పిల్లచేత వంచనిపించుకోవటం చాలాకష్టం. ఇట్టే సంబంధాలు కలిపేస్తారు. సరే... కూర్చో దీపా! ఏం తాగుతావు? కాఫీ, హార్లిక్స్, పాలు. వీటిల్లో ఏది అడిగినా ఇవ్వగలను...''

''మీరే చేసిస్తారేమిటి... ఇంట్లో మరెవ్వరు లేరా!''

''నేను ఒంటరివాడిని లేండి'' చంద్రం కంఠం బరువుగా పలికింది.

''సారీ. అలా అయితే నా కోసం మీరేమి శ్రమ పడక్కర్లేదు. ఇప్పుడే పెద్దమ్మ వద్దన్నకొద్దీ కాఫీ ఇచ్చింది. అసలే నాకు కాఫీ నయించదు. మీరు చెప్పిన లిస్ట్‌లో టీ లేదు. వుంటే కావాలనేదాన్నే! అది సరే... బొత్తిగా పొద్దు పోవడంలేదు. నాకు బుక్స్ ఏమైనా ఇస్తారేమో అని వచ్చాను.''

''నా టేస్ట్‌లు, మీ టేస్ట్‌లు సరిపడవే!''

''ఇప్పుడేమైనా చదవగలను... తెలుగు తప్ప.''

''అదేం చదవటం రాదా!''

''మాతృభాషే! కాని చదవటం, వ్రాయటం రెండు రావు. ఏం నేర్పుతారా?''

''వయోజన విద్యా?''

''అలాగే అనుకోండి.''

''ముందు మీకు ఇంట్రస్ట్ వుందో లేదో తెలుసుకొని నేర్పుతాను.''

''బాగుంది. ఎంట్రెన్స్ పరీక్ష వ్రాయా

లేమిటి ?'' అని హఠాత్తుగా గుర్తు వచ్చిన దానిలా ''ఇందాక మీ దగ్గర ఆల్బమ్ చూసాను. మీదేనా !'' అంది దీప.

''ఆఁ నావాళ్ళది !'' చంద్రం పొడిగా అన్నాడు.

''ఎవరూ లేరన్నారు !''

''ప్రస్తుతం. పుస్తకాలు కావాలా ? రండి చూపిస్తాను.''

చంద్రం వున్నట్టుండి గంభీరంగా ఎందుకయిపోతాడో, అనుకుంటూ అతని వెంట విధివరండాలోకి నడిచింది.

పక్కనే వున్న గది తలుపులు తీసి లైట వేసాడు. అదొక పెద్ద లైబ్రరీలా వుంది షల్ఫ్స నిండా కిక్కిరిసి ఉన్న పుస్తకాల బోలుడు, అన్నీ క్రమంగా సర్దివున్నాయి.

''అయ్యబాబోయ్ ! ఇవన్నీ బుక్సే, మీ

కొన్నవేనా'' అంటూ దీప అడిగే తీరు చూసి చంద్రం నవ్వాడు.

''ఆహాఁ నేను కొన్నవే! చిన్నప్పటినుంచి ఏ పుస్తకం చదివినా, జాగ్రత్త చేసుకునే అలవాటు. అవే మెల్లగా పోగైయ్యాయి.''

''తెలుగు, ఇంగ్లీషు, హిందీ... అన్ని బుక్స్ వున్నాయి. బహు భాషా ప్రవీణులన్నమాట.''

''ఏదో కొద్దిగా తెలుసు.''

''బాగుంది. చెరువు పక్క నుంచుకొని నీరు కోసం వెతుక్కున్నట్లు నేను బుక్స్ కోసం...వేరే తెప్పించుకోక్కర్లేదు.''

దీప అందులో తనకు నచ్చిన నవలలు మటుకు తీసుకుంది!

దీప చేతిలో పుస్తకాలు చూస్తూనే చంద్రం ''మీలాటివాళ్ళు మంచి పుస్తకాలు చదవాలంటారు. ఇలాటి నవలలు కావు'' అన్నాడు.

''మీలాటివాళ్ళంటే?''

''అదే, ప్రెగ్నెంట్ లేడీస్...పుట్టబోయే పాప...''

''స్టాప్ ఇట్. అలా మాట్లాడి నాకు చికాకు కలగచేయవద్దు... ఆ విషయాన్ని మర్చిపోటానికి ఎంతకష్టపడుతున్నానోమీకేం తెలుసు... థాంక్స్'' అంటూ బుక్స్ తీసుకొని విసవిస వెళ్ళిపోతున్న దీప వంక విచిత్రంగా చూస్తూ నిలబడిపోయాడు చంద్రం. తనన్న మాటల్లో ఆమె మనసును అంత కష్టపెట్టేది ఏముందో చంద్రానికి అర్థం కాలేదు. చటుక్కున శారదమ్మ ఆనాడు దీప గురించి చెప్పిన మాటలు గుర్తువచ్చి ఒక్కసారి ఆమెపట్ల సానుభూతితో నిండిపోయింది మనసు!

5

దీప సహజంగా ప్రొద్దున్నే లేవదు. తెల్లవారుతుండగానే, సూర్యకిరణాలు సూటిగా ముఖంమీద పడగానే, తిరిగి లోపల తన గదిలో మళ్ళీ పడుకుంటుంది. శారదమ్మ దీప ఎప్పుడు లేచినా ఏం పట్టించుకోదు. ఆ రోజు దీపకు మెలకువ వచ్చినా బద్ధకం వదలక అలాగే పడుకుంది. శారదమ్మ వంటింట్లో ఎవరితోనో మాట్లాడటం విన్పించింది, అవతల కంఠం చంద్రందిగా పోల్చుకుంది.

''దీపకి కాఫీకి బదులు టీ ఇవ్వమ్మా. అదే ఇష్టం అనుకుంటాను. నిన్న భాస్కరం విజయవాడ వెళుతుంటే టీ ప్యాకెట్స్ తెప్పించాను.''

''అలాగా – దానికేది ఇష్టం అయితే అదే ఇస్తాను. కాని మందులు మాత్రం బొత్తిగా తాగటంలేదు నేనేం చెప్పినా!''

''మళ్ళీ నాకు ఆ లేడీడాక్టర్ చేతిలో చివాట్లు తప్పవన్నమాట. వెళ్ళినప్పుడల్లా నన్ను తిడుతున్నారు'' నవ్వుతూ అన్నాడు చంద్రం.

''బాగుంది. నీ తప్పేమిటి?''

''ఆవిడ ... దీపకు నేను భర్తననుకుంటోంది.'' ఆ చెప్పే తీరు విన్పించి దీపకు కూడా నవ్వు వచ్చింది.

''పక్కనున్నందుకా ... '' అని శారదమ్మ ఒక్కసారి నిట్టూర్చి, ''నిన్న భాను ఉత్తరం వ్రాసింది.''

''ఆహాఁ!''

''ఏమిటో ... ఈ కాలం వాళ్ళు ఏదైనా తేలిగ్గా తీసుకోగలరనిపిస్తుంది...'' శారదమ్మ ముఖం కళావిహీనం అయింది ఆ విషయం చెబుతున్నప్పుడు.

''ఎందుకమ్మా! అలా అంటున్నావు.''

''భాను వ్రాసింది చూస్తే నా కలాగే అనిపించింది. దీప పురుడు కాగానే, ఆదేదో పాస్‌పోర్ట్ కోసం ప్రయత్నించమనీను, వచ్చేలోగా ఆ పుట్టిన పాపను ఏ అనాథ ఆశ్రమానికో ఇచ్చేసి రమ్మనీ...ఎంత తేలిగ్గా బంధాలు తెంచుకుంటున్నారో చూడు. అయినా కన్నతల్లి దీప పాపం, ఎంత బెంగ పడుతుందో...''

శారదమ్మ మాటలకు చంద్రానికి నవ్వు వచ్చింది. దీప ఉద్దేశ్యంకూడా 'అదే' అని తెలిస్తే ఆమె మనసు ఇంకా బాధపడుతుందని తెలిసినా చెప్పక తప్పలేదు –

''దీప కూడా అదే అభిప్రాయం వున్నట్లు నా దగ్గర ఒకటి రెండుసార్లు వ్యక్తంచేసింది. అయినా ఆ పాపను తీసుకొని వెళితే అక్కడ తన భవిష్యత్ ఏం కాను.''

''ఊఁ ఏం చేయాలని వ్రాస్తే అదే చేద్దాం! చూస్తూ చూస్తూ పసిగుడ్డును అనాధాశ్రమాల పాలుచేయడం నాకు మనసు కష్టంగా వుంది.''

''అమ్మా! నువ్వేం బాధపడకు. నీకీ విషయం చెప్పాలని చాలా రోజులనుంచి అనుకుంటున్నాను. దీప అనుమతిస్తే, ఆ పుట్టబోయే పాపను నేను పెంచుతాను...''

''నువ్వా!''

''ఔనమ్మా. నా ఒంటరి జీవితానికి వెలుగు అవుతాడు...''

''చంద్రం... నువ్వెందుకలా నిరాశగా మాట్లాడుతున్నావో బొత్తిగా అర్థం కావటం లేదు. నిన్నకూడా ఆ కరణంగారి భార్య వచ్చి వెళ్ళింది, మీరే చంద్రాన్ని ఎలాగైనా ఒప్పించండి... మా రాణికేం కాలు ఒంకరా, చెయ్యి వంకరా, అంటూ చాలాసేపు నన్ను వేధించి వెళ్ళింది'' శారదమ్మ ఆపేక్షగా చూస్తూ అంది.

చంద్రం మొహం అప్రసన్నంగా మారింది.

''కరణంగారితో సూటిగా చెప్పాను ఈమధ్యే, అలాటి ఉద్దేశ్యాలు పెట్టుకోవద్దని. మళ్ళీ ఈ రాయబారాలేమిటి. ఈసారి వస్తే గట్టిగా చెప్పమ్మా, చంద్రం అస్సలు పెళ్ళే చేసుకోడని...'' చంద్రం ఖచ్చితంగా అన్నాడు.

''ఎందుకలా మొండితనంగా మాట్లాడతావ్ చంద్రం. ఆడకైనా, మొగకైనా ఒక తోడు అవసరం. ఒంటరిగా

మహా యాత్ర



పశ్చిమ జర్మనీలోని హీడిల్‌బర్గ్‌కు చెందిన ఫ్రాంక్ కాఫ్‌మన్ అంధుడు. కళ్ళు పూర్తిగా కనపడవు. అయితే ఏం, చేతిలో ఒక కర్ర పుచ్చుకుని, కావలసిన సామానులన్నీ భుజంమీద వేసుకుని రెండువేల కి. మీ. దూరంలో గల నార్వేలోని కేప్ పట్టణానికి మార్చి 22న బయల్దేరాడు. ఈ రెండువేల కిలోమీటర్లను ఆయన పాదయాత్ర చేస్తాడు.

నువ్వు ఇంట్లో వుంటే ఎంత బాధగా వుంటుందో నాకు. ఒక్కసారి ఏదో ... ''

''పోనీయ్ అమ్మా ! ఇంకా ఆ జ్ఞాపకాలే వద్దు. వాటినుంచి ఎంత దూరంగా పారి పోదామన్నా వీలుకావడంలేదు.'' దీప మళ్ళీ అతని గొంతులోకి వచ్చి చేరిన గంభీరతకు ఆశ్చర్యపడింది. 'భలే మనిషి' అనుకుంటూ ఇవతలకు వచ్చింది.

అప్పటికే గుమ్మం దాటబోతున్న చంద్రం దీప రాకను చూసి, ఒక్కసారి తలెత్తి ''హలో ! బాగా నిద్రపట్టిందా ?''

''ఆఁ పావుగంట క్రితం వరకు మంచి నిద్రేపట్టింది'' అంది కవ్వింపుగా.

''అమ్మ నువ్వు మందులు సరిగ్గా వేసుకోవటం లేదని చెప్పింది. ఈసారి ఆ డాక్టర్ తిట్టేటిట్లు నువ్వు పడుదువుగాని. అనవసరంగా నేను భరిస్తున్నాను.''

''మరి భర్తనని చెప్పకున్నావుగా !''

''మై గాడ్ ! ఎవరు నేనా ... ఏమంటున్నావ్ !'' కంగారుగా అన్నాడు చంద్రం.

''అందుకే భరించమంటున్నాను'' అంటూ కిలకిల నవ్వి లోపలికి వెళ్ళిపోయింది.

చంద్రం విస్తుబోయాడు.

* * *

సాయంకాలం నీరెండ చెట్లమీద పడి జారుతోంది ! రకరకాల పక్షులు గుంపులు గుంపులుగా ఎగిరి చెట్లమీద వున్న తమ స్థావరాలకు చేరుకుంటున్నాయి. గోధూళి వేళ, చంద్రం సన్నజాజి పూలను ముందర రాశిలా పోసుకొని దండ గుచ్చుతున్నాడు. దీప రాకను గమనించలేదు. దీప పూర్వం తీసుకున్న పుస్తకాలను తిరిగి ఇచ్చేసే నెపంమీద వచ్చింది. చంద్రం అంత తీరుబడిగా చేస్తున్న ఆ పని దీపకు ఆశ్చర్యం కలిగించింది.

''ఎవరి కంత ప్రేమగా మాల కడుతున్నారు ?''

దీప కంఠం విని తలెత్తకుండానే ''ఒక దేవతకు'' అన్నాడు చంద్రం.

''అబ్బ ! మీ ఇంట్లో మనుష్యులే కాకుండా దేవతలు కూడా వున్నారన్న మాట.''

''ఒకప్పుడు ఆ దేవత నాతోనే వుండేది.''

''ప్రస్తుతం''

''లేదు''

''వెళ్ళిపోయిందా ?''

''చనిపోయింది !''

''చంద్రం, ఎవరిగురించి నీవంటున్నది.''

''నా భార్య గురించి.''

దీప రెండు క్షణాలు మ్రాన్పడిపోయింది.

''నీకు పెళ్ళి అయిందా !''

''ఏం కాకూడదా !''

''అలా అని కాదు. ఆమె ఎందుకు పోయారు.''

''అదేం ప్రశ్న'' పేలవంగా నవ్వాడు అతడు.

''చిన్నవయస్సులో ... !'' దీప నసుస్తూ అంది.

చంద్రం మరేం సమాధానం చెప్పకుండా మాల కట్టటంలో నిమగ్నం అయ్యాడు.

దీప అతన్ని గురించే ఆలోచిస్తోంది.

"దీపా" హఠాత్తుగా పిల్చాడు చంద్రం.

'ఊఁ'

"ఒక విషయం చెబుతాను. వింటావా!"

'ఆఁ'

"నువ్వు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవటంలేదు. మీ అమ్మగారు వాళ్ళు నీ దగ్గర వుంటే వాళ్ళు చెబితే నువ్వు కాదంటావా? నీకేదైనా అయితే మీ పెద్దమ్మకెంత మాట. ఆవిడ మనసు నొప్పించకు. ఈ టైమ్‌లో చాలా జాగ్రత్తగా వుండాలి, దీపా! నువ్వు ఇష్టమున్నా లేక పోయినా తల్లివయ్యావు. కోపం ఏదైనా వుంటే అందుకు కారణం అయిన వాళ్ళమీద చూపించాలి. అది పుట్టబోయే పాపమీద చూపించటం అవివేకం!" చిన్నపిల్లను బుజ్జగించినట్లు అతను మృదువుగా చెప్పేసరికి దీపకు అతని మాటలు త్రోసిపుచ్చాలనిపించ లేదు.

"ఓ. కే! అలాగే మందులు తీసుకుంటాను."

"చాలా థాంక్స్ దీపా!"

"సరే, నేను మీ మాట విన్నాను. మరి మీరు నా మాట ఒకటి వినాలి?"

"ఏమిటి?" కాస్త కంగారుగానే అడిగాడు చంద్రం.

"ఏమిటంత భయం. రాణిని పెళ్ళి చేసుకోమని అడగనులేండి!"

"బతికించావ్! ఏమో రాణి నిన్ను రాయబారిగా పంపిందనుకున్నాను ... ఇంతకీ ఏమిటా కోరికా!"

"నాకు మీ శ్రీమతి ఫోటో చూపిస్తారూ?"

చంద్రం ముఖం కళావిహీనం అయింది మళ్ళీ.

* * *

ఆ రోజు రాత్రి భోజనాలు అయి, ఆరుబయట చేరాక, శారదమ్మతో అంది దీప — "పెద్దమ్మా! ఈరోజు చంద్రం భార్యను చూశాను ... చాలా బాగున్నారు."

"ఇంకెక్కడి చంద్రం భార్య ... సీత పోయి రెండేళ్ళయింది ఈ రోజుకి."

"అదే పెద్దమ్మా! ఫోటోలో చూశాను. చాలా అందంగా వుంది."

"ఔనే...దిదిమి దీపం పెట్టుకోవచ్చు."

"నువ్వు చూశావా పెద్దమ్మా!" కుతూహలం వెలియబుచ్చింది.

"ఆఁ నేనెందుకెరగనే! పక్క ఇల్లేగా... ఎప్పుడూ పెద్దమ్మా అంటూ వస్తూ పోతూ వుండేది. మంచి కలుపుగోలు మనిషి. ఆ ఇద్దర్నీ చూస్తే మనసు ఆనందంతో నిండిపోయేది. చంద్రం తల్లిదండ్రులకే కళ్ళు మూసుకు పోయాయిగాని, సీతకేం బంగారుతల్లిలా వుండేది."

"చంద్రానికి అమ్మా, నాన్న వున్నారా... ఎవ్వరూ లేరన్నాడు."

"ఇప్పుడు లేరు. సీత కంటే ముందే చనిపోయారు, వాళ్ళు వెళుతున్న విమానం కూలి..."

"పాపం... అసలు సీత ఎలా పోయింది పెద్దమ్మా..." ఆవలిస్తూ అంది.

"పడుకోవే... మళ్ళీ రేపు డాక్టర్ దగ్గరకు వెళ్ళాలేమో కదూ..."

"అప్పుడే నెల అయిందా..." బద్ధకంగ అంది దీప.

"ఈసారి పదిహేను రోజులకే రమ్మని చెప్పిందిటకదా! చంద్రం అన్నాడే నిన్న... పడుకో — చాలా పొద్దుపోయింది." అంటూ శారదమ్మ మరోవైపు ఒత్తిగిలి పడుకుంది.

దీపకు అప్పుడే నిద్రపట్టటంలేదు. ఎంతో గంభీరంగా వుండే చంద్రం వెనక చాలా ట్రాజిడి అల్లుకొనివుందని అనిపించింది ఎందుకో! నిజంగా సాటి ఆడవాళ్ళు ఈర్ష్య పడేలావుంది సీత అందం. అలుచిప్పల్లాంటి కళ్ళు, కొనుగావున్న ముక్కు, చిగురాకుల్లాంటి పెదిమలు, జీవకళ తొణికిసలాడులోంది. అంత అందమైన స్త్రీ ఈనాడు లేదు అనుకుంటే తనకే బాధగా వుంది. ఇక చంద్రం ఆ దురదృష్ట ఘడియలను ఎలా తట్టుకున్నాడో. చంద్రం, సీతను చాలా ప్రేమించి వుంటాడు. అందుకే, మళ్ళీ పెళ్ళి మాట తలపెట్టకుండా, సీత జ్ఞాపకాలతో బతుకుతున్నాడు. తన తండ్రికి, ఒక క్లోజ్ ఫ్రెండ్ వుండేవాడు. అతడు అమెరికన్ అయిన ఒక జర్మన్ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళికి తనుకూడా వెళ్ళింది తల్లిదండ్రులతో. ఇద్దర్నీ, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా వున్నారు. చిరునవ్వుతో అందర్నీ ఆకట్టుకున్న ఆవిడను చూడగానే తను చాలా ముచ్చటపడింది. ఆ తరువాత ఆ జంట చాలా పార్లు తమింటికి టీ కని డిన్నర్లకి వచ్చేవాళ్ళు. ఎప్పుడొచ్చినా ఆ ఆంటీనుంచి తనకి మంచి మంచి బహుమతులు వచ్చేవి. తమ్ముడ్ని, తనను కూర్చోపెట్టుకొని బోలెడు కథలు, కబుర్లు చెప్పేది. ఒక ఏడాది తరువాత తండ్రి, తల్లితో చెబుతుంటే వింది— "ఈమర్యే రాబిన్స్ వాళ్ళ మిసెస్‌కి విడాకులిచ్చాడుట." అంటుండటం. అమ్మ కంగారుగా "అదేం, ఎందుకు. ఏమైంది. ఆవిడ చాలా మంచిదే!" తన మనసు అదేమిటో తెలుసుకోవాలన్న ఆత్రుతలోనే వుంది. చాటుగుండా మాటలు వినటం తప్పని తెలిసినా, అక్కడే నిలబడి ఎదురుచూస్తోంది తండ్రి చెప్పబోయే మాటల కోసం.

"ఆఁ ఏముంది ... జర్మన్ వెళదామని అందిట ఒకసారి. మదర్ కంట్రీ చూడాలని వుంటుందిగా. కాని అతను ఒప్పుకోలేదుట. అదే చిలికి చిలికి గాలివాన అయింది. చివరికి ఇద్దరూ విడిపోదామని నిశ్చయించుకున్నారు. విడిపోయారు ... " తండ్రి చెప్పినంత తేలిగ్గా తను తీసుకోలేకపోయింది ఆ విషయాన్ని.

మళ్ళీ నెల తిరక్కుండా ఆయన ఇంకో ఆమెను పెళ్ళి చేసుకొని, తమ ఇంటికి తీసుకొచ్చినా, కుతూహలం కొద్దీ అయినా వాళ్ళున్న రూమ్‌లోకి తొంగి చూడలేదు. ఆవిడను తలుచుకుంటే తన కిప్పటికీ కళ్ళు చెమరుస్తాయి. కాని చంద్రం చనిపోయిన సీత గురించి బెంగపడుతూ రోజులు గడపటం విచిత్రంగ వుంది దీపకు. భార్యను అంతగా ప్రేమించేవాళ్ళు వుంటారా!!

(ఇంకా వుంది)



చట్టాని కట్లూ..గట్లూ...

పులిచెర్ల సుబ్బారావు

ఎండ కాలుతోంది. గాలి వెచ్చగా వీస్తోంది.

పొలం ప్రక్కన కుంట వొడ్డున చెట్టు నీడన్నే కూచుని కొరివికారం కలుపుకుని అన్నం తింటున్నాడు నరసయ్య పచ్చడన్నం పూర్తికాగానే అతని దోసిట్లో మజ్జిగన్నం పొయ్యడానికి సిద్ధంగా కూచునివుంది అతని భార్య.

తెల్లారగట్ట నుంచి పొలం దున్నుతూ ఉంటే ఇప్పటికి సగం పొలం కూడా కాలేదు. దున్నడం అంటే పైపైన దున్నడమా ఏమిటి ? భూమి పెల్లగిలి రావలసిందే. గడ్డ ఎక్కడికక్కడ పగిలి పొడిపొడి కావలసిందే. బళ్ళకొద్దీ తోలిన ఎరువు కడకంటా కలిసిపోవలసిందే.

పొలం విరగబండాలి. కవులు పోను తన ఇల్లు ఏడాది పొడవునా గడవాలి.

పొలంవైపు చూస్తోంటే తింటున్న కొరివి కారం మరీమరీ రుచిస్తోంది నరసయ్యకి. పొలం అంటే పొలమా ! మొనగాడి పొలం ! ఇరవై ఏళ్ళ నుంచి తన నాగలి కింద నలిగి అంకెకి వచ్చింది. అసలు ఎవరిదైతేనేం ? ఇన్నాళ్ళు ఇది . తన చెమటతోనే తడిసి పదునవుతూ వచ్చింది.

కుంటలో నీళ్ళు ముంతతో తీసుకుతాగి మజ్జిగన్నం కోసం దోసిలి పట్టాడు నరసయ్య ఇంతలో పక్కపొలం గట్టుమీదుగా వెంకట్రామయ్యా, అతని కొడుకు సత్యం రావడం కనిపించింది. మాసిపోయిన గడ్డం, పీక్కుపోయిన దవడలతో చిక్కి సగమైన వెంకట్రామయ్య ఎగశ్వాసతో అవస్థ పడుతూనే ఇంకా దున్నడం మొదలెట్టని తన పొలంవైపే చూస్తూ నిదానంగా నడుస్తున్నాడు తండ్రి నిదానానికి ముఖంలో తీవ్రమైన విసుగ కనబరుస్తూ వస్తున్నాడు సత్యం.

''రా బావా అన్నం తిందువుగాని'' అన్నాడు నరసయ్య.

వాళ్ళిద్దరిదీ ఒకే కులం కాకపోయినా ఆప్యాయత అలాంటిది.

''తినే వొచ్చానోయ్'' ఉస్సురంటూ చెట్టు నీడన కూలబడ్డాడు వెంకట్రామయ్య. క్షయవ్యాధి లక్షణాలు అతని మొఖాన్నే కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. సత్యం మాత్రం అలాగే నించున్నాడు.

''వొంటో ఎట్టాగుంది బావా ?'' అని పరామర్శించి జవాబు కోసం ఎదురుచూడకుండా సత్యంవైపు తిరిగి ''ఏదో పెద్దాస్పత్రిలో చేరుస్తా నంటివిగా అల్లుడూ ?'' అన్నాడు నరసయ్య.

''మంగళగిరి శానిటోరియమ్‌లో చేరుస్తున్నాను మావా ! ఏదీ రమ్మంటే వొస్తేనా ? ఎంతసేపూ పొలమో పొలమో అంటాడు. ఈ జావాబెత్తేడు పొలం మునిగిపోతుందని వాపోతాడు. నువ్వు చెప్పు మావా ! ఒక ఏడాదిపాటు కవులుకిస్తే కొంప మునిగిపోతుందా ?'' అన్నాడు సత్యం చాలా విసుగుదల కనబరుస్తూ.

''అవునన్నా ! వొంటికంటే ఎక్కువా ఈ పొలమూ పుట్రా ? ఎంటనే పోయి ఆస్పత్రిలో చేరు'' అంది నరసయ్య భార్య.

''చేస్తా చేస్తావున్న పొలం వొదిలిపోవాలంటే ఎవురికైనా కష్టమేలేవే !'' అన్నాడు నరసయ్య. దోసిట్లో పోసిన మజ్జిగన్నం కాస్తా తాగేసి కుంటలో నీళ్ళు తాగి మూతీ, మీసాలు తుడుచుకున్నాడు. తరవాత వెంకట్రామయ్య సరసనే కూచుని చుట్ట చుట్టడం మొదలెట్టాడు.

''ఎన్నాళ్ళు ? ఒక్క ఏడాదేగా ! ఈలోగా రోగం నయమై తిరిగి వొస్తానే ఉండె !'' అంది నరసయ్య భార్య

''అదిగదమ్మా ! ఇనుముకు చెదలంటినట్లు నాకీ జబ్బొచ్చి నేను మూలపడ్డానే అనుకో అయితే మాత్రం కవులు కియ్యాలా ? ఏదో తాతలనాటి సొంత పొలం రెండెకరాలుండబట్టేగా ఇన్నాళ్ళు సంసారం లాక్కొచ్చాను. అట్టాగే ఈ వొక్క ఏడూ నేను ఆస్పత్రిలో ఉన్నా ఎగసాయం చేస్తే ఏం ?' కొడుకువైపు చూడకుండా కడుపులో ఉన్న బాధంతా వెళ్ళగక్కాడు వెంకట్రామయ్య.

''ఇదీ వరస. మాటకొస్తే నన్ను వ్యవసాయం చెయ్యమంటాడు మావా ! ఉద్యోగం చేసేవాణ్ణి నాకెట్టా కుదురుతుంది చెప్పు. పొద్దున లేచి సైకిల్ తొక్కుకుంటూ గుంటూరు వెళ్ళి సాయంత్రందాకా ఆఫీసులో వుండి మళ్ళీ వూరు చేరుకునేసరికే పొద్దుపోతావుంది'' అన్నాడు సత్యం

తండ్రీ కొడుకుల వివాదం వింటూ చుట్ట ముట్టించాడు నరసయ్య.

''ఈ భూదేవిని వొదిలిపోవాలంటే ఎంత కష్టమో మట్టి పిసుక్కుని బతికే మాకు తెలుసల్లుడా ! నేను జూడు ఇది కవులు పొలమే అయినా రోజుకు రెండుసార్లయినా చేను చూడకపోతే నా పాణం కొట్టుకులాడతావుంటది'' అంటూ తన పొలంవేపు బంగారపు గనిని చూపినట్లు ఆప్యాయంగా చూశాడు.

కాస్సేపు నిశ్శబ్దం ఆవరించింది. ఆ చెట్టు నీడన్నే మరో ప్రక్క గడ్డి మేస్తున్న ఎడ్ల మెడల్లో గంటలు అడపాదడపా చప్పుడు చేస్తున్నాయి. ఆ చప్పుడు మరో ఏడాదిపాటు వినబడదుగదా అనే ఆలోచన రాగానే వెంకట్రామయ్య మనస్సు ఏదోలా అయిపోయింది.

''ఎట్టాగో ఓపికపట్టు బావా ! నీకేం నీ కొడుకు గుమాస్తా ఉజ్జోగం చేస్తున్నాడు. సొం

పొలం వుంది. కాకపోతే ఒక్క ఏడాది కళ్ళు మూసుకుంటే అయిపోయె !'' అన్నాడు నరసయ్య.

వెంకట్రామయ్య ఏమీ మాట్లాడకుండా నిట్టూర్చాడు.

''ఇంతకీ మన తిరపతయ్యకేగా కవులు కిచ్చింది !'' అంది నరసయ్య భార్య.

''అవును. పత్రం రాసివ్వడం కూడ అయిపోయింది'' అన్నాడు సత్యం ఖండించినట్లు. అతనికి మట్టి వాతావరణం నుంచి ఎంత త్వరగా బయటపడదామా అని వుంది.

''పత్తరం రాయడం కూడా అయిపోయిందీ ! ఇకనేం? రేపట్నుంచి దున్నుకుంటాడు. ఫరవాలేదులే బావా ! తిరపతి మావాడేగా ! వాడికింకా సొంత పొలమూ, కౌలుపొలమూ కూడా ఉంది. మన చేను గూడా బాగా ఎరువుపెట్టి చేసుకుంటాడులే. నువ్వు ఊరకే దిగులు పెట్టుకోమాక. వచ్చేయేడు మళ్ళీ ఈనాటికి నువ్వు అరక దున్నుతా వుంటావు'' వెంకట్రామయ్య మనస్సు కుదుట పరచడానికి ఏదో చెప్పాడు నరసయ్య.

ఎవరెన్ని చెప్పినా వెంకట్రామయ్య మనస్సు కుదుటపడనేలేదు. మట్టిగడ్డ చేతబట్టి నిమురుతూ ఉండిపోయాడు. నులివెచ్చని కన్నీటి చుక్కలు ఆ బెడ్డలో కలిసి అడాపొడా కానరాకుండా పోయాయి.

* * *

ఏడాది గిర్రున తిరిగొచ్చింది.

1980 జూలై 1వ తేదీ.

తెలుగు రైతుల చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయదగిన తేదీ.

ఆ రోజు ఉదయం మబ్బులు కమ్మడంవల్ల సూర్యుడు తన సువర్ణకాంతులు వెదజల్లడంలేదు.

ఇప్పుడు కుంట గట్టున ఎవరూ లేరు.

గట్టుకు ఇటూ అటూ ఉన్న పొలాల్లో చాలా మంది జనం దిగివున్నారు. పెద్దపెట్టున అరపులు, ఏడుపులు, తిట్లు, శాపనార్థాలూ వినబడుతున్నాయి.

వెంకట్రామయ్య, సత్యం తమ పొలంలో నిలదొక్కుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు వెంకట్రామయ్య బాగా తేలాడు. శానిటోరియమ్ నుంచి తిరిగొచ్చికూడా మూడు నెలలైంది. పొలం కోసం ఆవురావురు మంటున్నాడతడు.

''తిరపతయ్యా ! ఇది నీకు న్యాయం కాదు. ఏడాది తీరిపోయింది. అనుకున్న ప్రకారం నా పొలం నాకిచ్చెయ్యి. ఈ పొలం లేకపోతే నేను బతకలేను'' అన్నాడు వెంకట్రామయ్య. అతని స్వరం కంపిస్తూ వుంది.

తిరపతయ్య నిబ్బరంగా వున్నాడు. అతని వెనక ముగ్గురు కొడుకులూ కర్రలు చేతబట్టి నించుని వున్నారు.

జేబులోంచి పత్రం తీశాడు తిరపతయ్య.

''ఇదిగో, ఈ పత్రం స్వయంగా నీ కొడుకు రాసిచ్చాడు. దీనిమీద నీ వేలిముద్ర ఉంది. నువ్వు నాకు పొలం కవుల కిచ్చినట్లు దీంటో రాసివుంది'' అన్నాడు ధీమాగా.

''అవును. రాసిచ్చినమాట నిజమే. అందుకే ఈ ఏడాది అంతా కవులు చేశావుగా. ఇక నా పొలం నాకిచ్చెయ్యి.''

తిరపతయ్య నవ్వాడు —

''అట్టా వున్నావుగాని నువ్వు దేవాంతకుడివి వెంకట్రామయ్యా ! కవుల్దారీ చట్టం ఏమీ తెలియనట్టే మాట్లాడుతున్నావే ! ఈ రోజునుంచి ఈ భూమి నాది.'' అన్నాడు మీసం సరిచేసుకుంటూ.

వెంకటరామయ్య నోట మాట రాలేదు.

''నీదా ! ?'' అన్నాడు సత్యం ఎలాగో తేరుకుని.

''అవును. మాదే. ఇకనుంచి మీరు ఈ గట్టు చాయలకుగూడా రాకూడదు. కాకపోతే పంటలో నాలుగో వొంతు మీకు ఏటేటా ఇస్తావుంటాం. పంట పండకపోతే అదీ లేదు. మీరు అమ్ముకు పోవాలన్నా చవగ్గా మాకే అమ్మాలి. ఇదీ కవుల్దారీ చట్టం'' అన్నాడు తిరపతయ్య పెద్దకొడుకు తన న్యూస్‌పేపరు పరిజ్ఞానం వెల్లడిస్తూ.

రెండో కొడుకు ఏమీ మాట్లాడకుండా కండలు ప్రదర్శిస్తూ పొన్నువేసిన కర్రవాటం చూసుకుంటూ నించున్నాడు.

''భూస్వాముల పెత్తనం ఇక చెల్లదు. దున్నేవాడిదే భూమి'' అన్నాడు చిన్నకొడుకు గాబర్డీన్ పాంటు సరిచేసుకుంటూ. అతగాడు పట్నంలో చదువుతున్నాడు. చాలా అభ్యుదయ భావాలు కలిగి విద్యార్థి ఉద్యమాల్లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ పాల్గొంటూ ఉంటాడు.

వెంకట్రామయ్య ఒక్క ఉదుటున వచ్చి తిరపతయ్య చేతులు పట్టుకున్నాడు.

''తిరపతయ్యా! చిన్నప్పటినుంచి అన్నదమ్ముల్లా ఉన్నాం. మా పొట్ట కొట్టొద్దు. మాకున్నది ఈ రెండకరాల నేల మాత్రమే. పదెకరాల సొంత పొలమూ, ఇరవై ఎకరాల కవులు పొలమూ చేసు కుంటన్నావు. నా ఒక్కడి పొలమూ వొదిలేస్తే నీకు పొయ్యేది ఏమీలేదు. నీ కాళ్ళు పట్టుకుంటా. మమ్మల్ని పకుర్ని చెయ్యొద్దు'' అని దీనంగా బతిమాలసాగాడు.

''ఏహే పో'' అంటూ విదిలించుకున్నాడు తిరపతయ్య. ''నీ బీదయుపులు నాదగ్గర కాదు. నీకేం ? నీ కొడుకు గుమాస్తా ఉజ్జోగం చేస్తున్నాడు.''

''మీ అగ్రవర్ణాలవాళ్ళ పెత్తనం ఇంక చెల్లదు. ఉద్యోగాలూ మీవే పొలాలూ మీవేనా ?'' అంటూ విలదీశాడు అభ్యుదయ భావాలు పొంగిపొర్లే తిరపతయ్య చిన్నబ్బాయి.

సత్యంలో ఉడుకురక్తం ఉప్పొంగింది.

''ఒక్క ఏడాది కవులు చేసినంతమాత్రాన్న పొలం మీదయిపోతుందా ? కోర్టూ, గవర్నమెంటూ అంటె గుడ్డివా ?''

తిరపతయ్య పుత్రులంతా దిగ్గరగా వచ్చారు.

''పోపో. దిక్కున్నచోట చెప్పుకో పో.''

''సరే. చూస్తాన్.''

''ఏంట్రా గొర్రెం, నువ్వు చూసేది ? చూద్దువుగాని రా'' కర్రలు తిరగేసి ముందడుగు వేశారు తిరపతయ్య కొడుకులు.

తిరపతయ్య గుడ్లెర్రజేశాడు. తండ్రికొడుకుల వైపు తిరిగి ''అరేయ్ ! మీరిద్దరూ ముందు నా పొలం దాటిపోతారా లేదా ?'' అంటూ భీకరంగా ప్రశ్నించాడు.

''ఇది నా పొలం. ఎప్పటికీ నా పొలమే. నేను బతికినా చచ్చినా ఈ పొలంలోనే'' అన్నాడు వెంకట్రామయ్య దృఢంగా.

''సరే. ఇక్కడే చావు'' అంటూ అతన్ని ఓ తోపు తోశాడు తిరపతయ్య.

ఇంతలో ''ఆగండి ఆగండి'' అంటూ గట్టు మీద వున్న మునసబు పరుగు పరుగున వొచ్చాడు.

కిందపడి వొళ్ళంతా మట్టికొట్టుకున్నా లెక్క చెయ్యకుండా వెంకట్రామయ్య లేచి నిలబడి మునసబుగారి చేతులు పట్టుకున్నాడు.

''బాబ్బాబు ! మీరైనా న్యాయం చెప్పండి. జబ్బునపడి ఏడాదిపాటు కవులు కిచ్చినందుగ్గాను ఈ పొలం తనదేనంటన్నాడు తిరపతయ్య. మా తాత, మా అయ్య, నేను ఈ కాస్త పొలాన్నీ నమ్ముకుని రెక్కలుముక్కలు చేసుకుని బతికాం. ఇప్పుడేదో చట్టం వొచ్చిందని ఇది కాస్తా లాక్కుంటే నాగతేంకాను ? నా బిడ్డల గతేంగాను ?'' అన్నాడు వెంకట్రామయ్య దీనంగా.

''అంతా విన్నాను వెంకట్రామయ్యా ! ఏం చేస్తాం, నీ దురదృష్టం ! పైగా పత్రం రాసిస్తివి తెలివితక్కువగా.''

''మూజువాణీ అయినా చెల్లుతుందండోయ్ మునసబుగారూ !'' అన్నాడు తిరపతయ్య పెద్ద కొడుకు వెటకారంగా.

''ఇప్పుడేమనుకున్నా ఏమీ లాభం లేదు వెంకట్రామయ్యా ! ఏటేటా వాళ్ళు దయదలచి ఇచ్చినంత పుచ్చుకోవడమే ఇక మిగిలింది'' అన్నాడు మునసబు.

''ముందు వాళ్ళను మర్యాదగా పొలం నుంచి కదలమని చెప్పండి మునసబుగారూ !'' అన్నాడు తిరపతయ్య మీసం దువ్వుతూ.

''వెళ్దాం రా వెంకట్రామయ్యా !'' అన్నాడు మునసబు కష్టమ్మీద.

''నా పొలం నుంచి నేను వెళ్ళిపోవాలా? లేదు. నేను వెళ్ళను. ఇక్కణ్ణుంచి ఛస్తే కదలను. ఈ భూదేవి నా తల్లి. ఇన్నాళ్ళూ అన్నం పెట్టిన తల్లి...నన్ను ఈ మట్టిలోనే పూడ్చిపెట్టెయ్యండి... అమ్మా ... నిన్నొదిలి బతకలేను తల్లీ'' అంటూ ఉన్నపాటున పొలాన్ని కౌగిలించుకుని బావురుమని ఏడవటం మొదలెట్టాడు వెంకట్రామయ్య.

మునసబు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

తిరపతయ్యా, అతని కొడుకులూ నవ్వసాగారు. ఏం చెయ్యాలో తోచక సత్యం అలాగే నించుండిపోయాడు.

సరిగ్గా అదే సమయంలో పక్కపొలంలో అంత మోతాదులోనే అరుపులు వినిపిస్తున్నాయి.

ఆ పొలం కామందు కనకయ్యగారే సాక్షాత్తూ చేలో నిలబడి వున్నారు. పొలం దున్నడానికి ట్రాక్టరూ, దానికెదురుగ్గా నరసయ్య నాగలీ మోహరించివున్నాయి. కనకయ్యగారి చుట్టూ మంది మార్బలమూ కొలిచి వున్నారు. కరణంగారు కూడ ఓ పక్క నక్కి ఉన్నారు.

కనకయ్యగారంటే సామాన్యులు కారు. చుట్టు పట్ల నాలుగు గ్రామాలకి పెద్ద భూస్వామి. పిల్లా మేకా పేరిట రాసివున్న పొలం వందెకరాల దాకా ఎక్కడెక్కడో ఉంది. టౌన్‌లో పెద్దపెద్ద

ఆర్. బి. ఎస్. – గుడివాడ

పైస్థాయినుంచి దిగజారడం, లేదా క్రింద నుంచి పైకెగ్రాకడం – మనిషికి ఏది గొప్ప?

★ కిందనుంచి పైస్థానానికి నెమ్మదిగా వెడితే – కాస్త విశ్రాంతిగా కూర్చుంటాడక్కడ. అలా కాక ముందే పై మెట్టెక్కి కూర్చుంటే – యిష్టం లేనివాడెవడో కిందికి తోస్తాడు!

జి. ఎస్. కె. – మద్రాసు

నేను, మా బంధువుల అబ్బాయి గాఢంగా ప్రేమించుకున్నాం. కాని నా తల్లితండ్రులకు అతని కుటుంబం మంచిదికాదని అభిప్రాయం.

★ కుటుంబానికి కుర్రవాని బాధ్యత ఏముంటుందని? మంచి చదువు సంస్కారం వుండి ఉద్యోగం వుండి భార్యను పోషించకల స్తోమతు వుంటే – చేసుకోడమే – మంచి చెడు – మన దృక్పథంలో కూడా వుంటుంది. కొందరు యిష్టం లేకపోతే తక్షణం దాన్ని చెడు అనేస్తారు!

ఎ. ఎమ్. ఆర్. కె. – ఏలూరు

నా హృదయదేవతని విలుస్తానని, నా యింటికి వెలుగుగా వెలుగౌతానని ఎన్నో బాసలు చేసిన నా జ్యోతి నన్ను నా బీదరికాన్ని హేళనచేసి, ధనవంతుణ్ని పెళ్లాడి వెళ్లిపోయింది.

★ శుభం. సినిమాలోలాగా వెళ్లి 'సుఖంగా

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

బ్రతుకని' చెప్పక—గ్రీటింగు పంపిస్తే సరిపోతుంది. జ్యోతి కాస్త జ్వాలగా మారి మీ పొయ్యి ఎన్నాళ్లని రాజేస్తాను, అనుకునివుంటుంది —తప్పు పట్టకండి.

జె. సిహెచ్. – కావేరమ్మపేట

ధనము వున్నప్పుడు అంతా ప్రేమ కనపరచి చేరతారు బంధువులు. అది పోతే ఎవరూ కనబడరు.

★ అదే లోకధర్మం. డబ్బుల్లేని నీ దగ్గరకి ఏం బావుకుందుకని రావాలి?!

ఎస్. డి. – హైదరాబాదు

స్త్రీ రచయిత లందరికీ రచయిత్రుల సంఘం అని ఏర్పడింది. పురుషులు చాలామందే రచిస్తున్నారు. వారు సంఘం పెట్టుకోలేదేం? స్త్రీ పురుష రచయితలందరూ కలిసి ఒకే సంఘంగా ఏర్పడిన బాగుండదా?

★ బాగుంటుంది. కాని మూడ్డంలేదా అన్ని రంగాలలో స్త్రీలకిస్తున్న ప్రాతినిధ్యం? రాజకీయ రంగంలో కూడా – రచనా రంగంలోలాగే స్త్రీ ప్రాతినిధ్యానికి – విలువ అంతంత మాత్రంగానే యిస్తున్నారు. తమ కిష్టమైనవారికే ఎస్. ఎల్. సి. పదవో అంటకట్టి – అలా అడ్డదారిన మంత్రిత్వాలు అంటకడుతున్నారు. అలాగే రచయితల సంఘాలలో కూడా స్త్రీ రచయిత్రులకి ప్రాతినిధ్యం – దయా ధర్మభిక్షగా మాత్రమే యివ్వడం జరుగుతూంది. 'ఆడ రిప్రజెంటేషన్' కోసం అన్నట్టు – సభలూ సమావేశాలలో ఓ స్త్రీని వేస్తున్నారేగాని రచయితగా గుర్తించి కాదు. రచయిత్రులంతా అప్పుడప్పుడు కలుసుకోడానికి, వూహాలు ఉద్దేశ్యాలు కలబోసుకోడానికి రచయిత్రుల సంఘం అవసరం అయింది. ఇదీ రాష్ట్ర అకాడమీ ముద్దుబిడ్డగా తయారై పోయింది ప్రస్తుతం—అంటే ఉపయోగం పోయి అలంకారప్రాయమై పోయింది. ఉత్తరాదిన 'లేఖినీసంఘ్'లాగా – దక్షిణ భారత స్త్రీ రచయిత్రి లంతా ఏకమై – ఒకే సంఘంగా ఏర్పడితే ఎంతైనా బాగుంటుంది. అప్పుడే – సాహితీ రంగంలో వారు గుర్తింపు కోసం పాటుపడవచ్చు. 'తమ పత్రికల ప్రాచుర్యానికి రచయిత్రి పేరూ, తాము ఆడిపోసుకుందుకు రచయిత్రుల రచనలూ' వాడుకోవడం తగ్గుతుంది.

కాంట్రాక్టులన్నీ వారివే. పెద్దకొడుకు పెద్ద పోలీసు అధికారి. చిన్నకొడుకు సమితి ప్రెసిడెంట్. అల్లుడు కమర్షియల్ టాక్సు ఆఫీసరు. ఎంతటి ఎం.ఎల్.ఏ. గాని, యం.పి. గాని, మంత్రిగాని కనకయ్య మాట కాదనలేరు. అంతటివారు స్వయంగా పొలంలో దిగితే నరసయ్య వొణికిపోడూ?

"ఇన్నేళ్ళనించీ తమ కాళ్ళదగ్గర బతుకుతున్నాం. ఇరవయ్యేళ్ళనుంచీ ఈ పొలాన్నే నమ్ముకున్నాం. ఇప్పుడు పొమ్మంటే దిక్కులేని పచ్చులమై పోతాం బాబయ్యా! కనికరించండి. తమ పాదాలు పట్టుకుంటా" అంటూ వంగి కనకయ్య కాళ్ళు తాకబోయాడు నరసయ్య.

నరసయ్య భార్య కూడా అంత దీనంగానూ నిలబడివుంది.

నరసయ్య చేతులు తన గ్లాస్కోపంచెను తాకకుండా వెనక్కి జరిగాడు కనకయ్య. అయినా ప్రశాంతంగా అనునయంగా పలికాడు.

"చూడు నరసయ్యా! నీ దగ్గర దాచేదేమీ లేదు. ఈ కవుల్దారీ చట్టమొకటి వొచ్చిందిగా! అందుకని ఎందుకైనా మంచిదని కవులు పొలాలన్నీ స్వాధీనం చేసుకుంటున్నాను. అలాగే ఈ పొలమూనూ. నువ్వెంత ఏడ్చినా లాభంలేదు. వెళ్ళి ఎక్కడైనా వేరే పొలం చూసుకో."

"ఇరవయ్యేళ్ళనించి చేస్తున్న పొలాన్నే తమరు లాక్కుంటున్నారు. ఇంకెవరిస్తారు బాబూ?"

"ఏమో! ఎవరికర్మ కెవరు బాధ్యులు?... ఒరేయ్! కానివ్వండ్రా! ట్రాక్టర్ స్టార్ట్ చెయ్యండి" అంటూ పురమాయించాడు కనకయ్య.

ఎరుగున ట్రాక్టరుకు అడ్డం వచ్చాడు నరసయ్య.

"ఈ తల్లి లేకుండా నేను బతకలేను. నా

చట్టాని కటూ ఇటూ

పీనిగమీదగా పోనియ్యండి మీ టాక్టరు!"

కనకయ్య కళ్ళెర్రజేశాడు.

"పీణ్ణి వీడి ఆరకనీ లాక్కువెళ్ళి గట్టు అవతల విసిరేసి రండి" అని ఆజ్ఞాపించాడు.

ఇద్దరు బలిష్ఠులు నరసయ్యను అమాంతం ఎత్తుకున్నారు.

నరసయ్య భార్య లబోదిబోమంది.

నరసయ్య లబలబలాడుతూ కరణాన్ని చూస్తూ "కర్ణంగారూ! తమరైనా న్యాయం చెప్పండి బాబోయ్!" అని కేకలుపెట్టాడు.

దాంతో అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డాడు కనకయ్య.

"ఎవడ్రా ఈ వూళ్ళో నాకు చెప్పేవాడు? ఒరేయ్ నరిసిగా! పత్రం, మూజువాణీ, కవుల్దారీ చట్టం అని ఎక్కడైనా కూశావో, విన్నా, నీకు వత్తాసు పలికినవాణ్ణి తెచ్చి ఈ పొలంలోనే నిలువునా పాతేయిస్తాను. జాగ్రత్త."

కనకయ్య కంఠస్వరం తీవ్రతకు బెదిరి మట్టుపట్ల చెట్లమీది పక్షులు పారిపోయాయి.

కనకయ్య భటులు నరసయ్యనూ, అతని ఆరకనూ అమాంతం గట్టు అవతల కుదేసి అక్కడే నించున్నారు.

నరసయ్యా, అతని భార్యా నెత్తీ నోరూ కొట్టుకున్నారు.

"పొలం పోయింది... నా తల్లి పోయింది. నేనెట్టా బ్రతికేదిరా బాబోయ్!" అని ఏడుస్తూ పొలం మట్టి నెత్తిన చల్లుకోసాగాడు నరసయ్య.

కరణం నెమ్మదిగా అతన్ని సమీపించాడు.

"నరసయ్యా!"

"అయ్యా! కర్ణంగారూ! ఇంత అన్యాయం జరుగుతావుంటే చూస్తూ ఊరుకున్నారా బాబూ! రేత్రింబగుళ్ళూ ఎండనకా, వాననకా, చెమటోడ్చి ఈ పొలం చేసుకున్నాను. మీకూ తెలుసుగా! ఇప్పుడు నా గతేంకాను?"

"నరసయ్యా! ఈ పొలం కవులు చేస్తున్నట్లు ఒక్క పత్రమైనా నీ దగ్గర లేకపోయె. అయినా ఉన్నా చేసేదేమిటిలే! 'బలవంతుడెవ్వడో వాడిదీ ధర' అన్నారు. కనకయ్యగారికి వ్యతిరేకంగా నీ పక్షాన సాక్ష్యం చెప్పే గుండె ఎవరికుంది ఈ ఊళ్ళో? ఊరక ఏడ్చి ఏం ప్రయోజనం చెప్పు. ఎలాగో గుండె రాయి చేసుకుని బ్రతుకుతెరువేమిటో చూసుకో."

"ఈ చట్టం వొచ్చి నా కొంపకూల్చింది బాబోయ్!" అంటూ గుండెలు బాదుకున్నాడు నరసయ్య.

"చట్టాలు ఎప్పుడూ బీదవాళ్ల కొంపల్నే కూలుస్తాయి నరసయ్యా! నువ్వు కవుల్దారువైనా బీదవాడివి కాబట్టి ఉన్న ఆధారం కాస్త పోగొట్టుకున్నావు. మరి పొలం కామందు వెంకట్రామయ్య గతి చూడు. కవుల్దారు తిరపతయ్యకి అంగబలం, అర్థబలం ఉండబట్టే ఈ చట్టం అండ చూసుకుని వెంకట్రామయ్యను దిక్కులేనివాణ్ణి చేశాడు. అలా చూడు తన పొలం మట్టిలో దొర్లుతూ ఆవులా ఎలా అలమటించిపోతున్నాడో!"


అంత ఏడుపునూ దిగమింగి నరసయ్య పక్క పొలంవేపు దృష్టి సారించాడు.

పొలం సాళ్ళలో పొర్లాడుతూ ... మట్టిని ఆప్యాయంగా పులుము... కన్నీటితో చేను తడుపుతున్న వెంకట్రామయ్య కనిపించగానే అతని దుఃఖం ద్విగుణీకృతం అయింది.

"బావా!" అని ఆక్రోశిస్తూ ఆవేపుగా పరుగుతీశాడు నరసయ్య.



daCunha-S-22 TI


ఒక్క విమల్ మాత్రమే ప్రతి ఏడాది మీకు
అసామాన్య సూటింగ్స్‌ను సమర్పిస్తుంది.
అదే వరవడిలో ఈ ఏడుకూడా
ఎన్నో కొత్త రకాలు.
అద్వితీయ వి



'శుభోదయం'లో సులక్షణ

ఎన్. టి. ఆర్. చిత్రాలు

"సర్దార్ పాపారాయుడు" చిత్రంతోపాటు బీరం మస్తాన్‌రావు దర్శకత్వంలో కె విద్యాసాగర్ నిర్మించే తిరుపతి ఇంటర్నేషనల్‌వారి "ప్రేమ సింహాసనం", కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో చలసాని గోపి, కె. నాగేశ్వరరావు నిర్మించే విజయదుర్గా ఆర్ట్స్ పిక్చర్స్ "గజదొంగ" చిత్రాల షూటింగ్ కార్యక్రమాలు సెప్టెంబర్‌లో పూర్తవుతాయి. కె. వాసు దర్శకత్వంలో రియాజ్ భాషా నిర్మించిన స్టైఫ్ ఎంటర్‌ప్రైసెస్ "పరశురాముడు" ఈ నెలలోనే విడుదలవుతుంది దీపక్ దర్శకత్వంలో వి మహేష్, వి. రోహిణి నిర్మాతయుగా శిల్ప దర్శకుడు రాజేంద్రకుమార్ సమర్పించే "మహాపురుషుడు" చిత్రం నవంబర్ విడుదల ఆ తర్వాత విడుదలయ్యే చిత్రం కె. బాపయ్య దర్శకత్వం నెఱపిన రామకృష్ణా సినీ స్టూడియోస్‌వారి "నిప్పురవ్వ", కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఈశ్వరీ ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రం షూటింగ్ అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి నెల 1 – 10 తేదీల మధ్య, కె బాపయ్య దర్శకత్వంలో శ్రీరంగరాజు నిర్మాతగా డాక్టర్ డి. వి. ఎస్. రాజు సమర్పించే తిరుపతి ప్రొడక్షన్స్ "కలియుగ రాముడు" షూటింగ్ అక్టోబర్ – డిసెంబర్‌ల మధ్య ప్రతి నెల 10 నుంచి 20వ తేదీ వరకు, కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో కె. దేవీవరప్రసాద్ నిర్మించే దేవీ ఫిలిమ్స్ ప్రొడక్షన్స్ చిత్రం షూటింగ్ అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి మాసం 20–30 తేదీల మధ్య జరుగుతాయి. రామకృష్ణా సినీ స్టూడియోస్ పతాకంలో 1981 జనవరిలో ప్రారంభమయ్యే చిత్రానికి కె. బాపయ్య, ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే చిత్రానికి తాతినేని రామారావు దర్శకులు. ఏప్రిల్‌లోనే మరో చిత్రం కూడా ప్రారంభమవుతుంది. దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో జనవరిలో అంకురార్పణ జరిగే మరో చిత్రాన్ని కవి కొసరాజు రాఘవయ్యచౌదరి పుత్రుడు భానుప్రసాద్ నిర్మిస్తారు ఆగస్టులో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో టి త్రివిక్రమరావు నిర్మించే విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌వారి చిత్రం కాక జి. సి. కృష్ణంరాజు నిర్మించే మరో చిత్రం కూడా మొదలవుతుంది.

సినిమా

కొత్త వెన్నెల

"అక్టోబర్ 5 నుండి నవంబర్ 5 వరకు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది," అన్నారు జయశ్యామ్, ఎం. ఎ ఈయన కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నెఱపే మయూర్ ఎంటర్‌ప్రైసెస్‌వారి "కొత్త వెన్నెల" చిత్రానికి ఆగస్టు 30న పెండ్యాల సంగీతంలో సి. నారాయణరెడ్డి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. ప్రభ, గీత, పండరీబాయి, జయవిజయ, జయవాణి, రాగిణి, వసంత, రాజేశ్వరి, సిలిమ, మాధవీలత, కొత్త హీరో సురేష్‌కుమార్, బాలకృష్ణ, లక్ష్మణరావు, శాంతిస్వరూప్, శ్రీనివాసరావు, శశిమోహన్, మనోరంజన్, రమణమూర్తి, రాజేష్, జయదేవ్, చక్రధరరావు నటవర్గం. గీతాలను శ్రీశ్రీ, వై. రా., కూడా రాశారు. దశరథరామయ్య ఛాయాగ్రాహకుడు. రత్నం శిల్పం, జి. జి. కృష్ణారావు కూర్పు, రాజు నృత్యాలు చంద్రమోహన్ సహకార దర్శకత్వంతో నిర్వహణ: పొన్నతోట రఘురాం. "జనవరిలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా విడుదల చేస్తున్నాం," అన్నారు నిర్మాత కటికనేని మధుసూదనరావు, బి. ఎస్. సి.

జాబిల్లి

"టీన్ ఏజ్ లవ్ స్టోరీ," అన్నారు దేవదాస్ కనకాల. ఈయన దర్శకత్వంలో "నాగమల్లి" తర్వాత డి. భాస్కరవర్మ నిర్మించే ఎ. ఆర్. ఇంటర్నేషనల్ వారి "జాబిల్లి" చిత్రానికి ఆగస్టు 29న వేటూరి రాసిన గీతం రాజన్ – నాగేంద్ర స్వరకల్పనలో ధ్వనిముద్రిక చేయబడింది. ఆర్. ఎం. భల్లా ఛాయ, తోట శిల్పం, రవి కూర్పు నిర్వహిస్తారు.



'కాళి'లో సీమ,
ఫటాఫట్ జయలక్ష్మి



'బంగారు బావ'లో
యన్. వరలక్ష్మి, శ్రీధర్

* * *

తోడు దొంగలులో తాగుబోతులు

అర్ధరాత్రి . . కృష్ణ (కృష్ణ), కిశోర్ (చిరంజీవి) ఫుల్లుగా తాగేసి, తూలుకుంటూ నడుస్తున్నారు. భూదేవే తప్పతాగేసి తడబడుతోందన్న డౌటొచ్చింది కృష్ణకు. అదే బాహాటంగా ప్రకటించాడు కాని, కిశోర్ అవేవీ వినిపించుకునే స్థితిలో లేడు. తూలుతూ, ఓ ఎలెక్ట్రిక్ స్తంభం మీద చేత్తో కొడుతూ, "ఎవరండీ లోపల? తలుపు తియ్యండి !" రకరకాల స్వరాల్లో పిలిచాడు.

కృష్ణ వచ్చిన నవ్వుని ఆపుకుంటూ, "ఒరే, తాగుబోతు, రాస్కెల్ ! కొబ్బరిచెట్టుని పట్టుకొని ఇల్లనుకుంటున్నావా ?" అని అడిగాడు.

"మరి ... పైన లైటు వెలుగుతోంది కదా ?"

"ఏడిశావ్ ! అది సుక్కల్లో సెంద్రుడు."

"**ఓహ్ !**" అంటూ సదరు నిజాన్ని ఒప్పేసుకుని, మరో రెండడుగులు తూలి, ఓ చెత్త కుండీని చూసి బేర్‌మని ఏడవడం ప్రారంభించాడు కిశోర్. "కృష్ణా ! మనిల్లు ఇంత చిన్నదై పోయిందేమిట్రా ?"

"ఏడిశావ్ ! నువ్ తాగితే మనిషివి కావు ఇది ఇల్లట్రా ? పెద్ద మయ్య," అన్నాడు కృష్ణ.

కిశోర్ బోలెడు ఆశ్చర్యపడిపోయి, చెత్త కుండీలోకి తొంగిచూసి, కృష్ణకు దండం పెడుతూ, "ఓహో ! ఎంత విగ్నానివి, కృష్ణా ? ఎంత తాగినా చెదరవు కదా ?" అన్నాడు.


"మనిల్లు అటు. పద !"

ఒకళ్ళనొకళ్ళు ఆసరా చేసుకొని, తాముండే చోటికి చేరుకోడానికి ఇంకా ఎంతగా తడబడాలో !

కె. వాసు దర్శకత్వంలో కె. మహేంద్ర నిర్మించే టి. వి. ఇంటర్నేషనల్ వారి "తోడు దొంగలు" చిత్రానికి జంధ్యాల రచన, సత్యం సంగీతం, వెంకట్ ఛాయ ఇతర ఆకర్షణలు.

సినిమా పోష్టర్లపై గవర్నర్ విసుర్లు

కృష్ణాష్టమి సందర్భంగా ఆగస్టు 31న మద్రాసు సిటిజన్స్ కమిటీ ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ సంగీత తరంగాలు ప్రేక్షకుల హృదయాలలో చిరకాలం మధురస్మృతులుగా నిలిచిపోతాయి. ఈ ఉత్సవాలకు నాందిగా పి. ఎల్. నరసింహమూర్తి, పి. విజయలక్ష్మి చిత్రీకరించిన శ్రీకృష్ణుని చిత్రాల ప్రదర్శనను కన్వీనర్ టి. వి. కె. శాస్త్రి ఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శనకు ప్రారంభోత్సవం గావించిన తమిళనాడు గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారి "యువకులంతా ఇటువంటి చక్కని ప్రదర్శనలు చూస్తే, సినిమా పోస్టర్లు చూసి మలినమైపోతున్న వారి మనస్సులు ప్రక్షాళించబడినట్లవుతుంది," అన్నారు.



'సంధ్య'లో
గీత, సుజాత

మన వూరి భారతం చిత్రానికి డాక్టరిణి దర్శకత్వం

"పట్నంపిల్ల" చిత్ర నిర్మాత కె. తాతాజీ ద్వితీయ చిత్రం "మన వూరి భారతం"కు ఆగస్టు 22న తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిన పూజా కార్యక్రమం జరిపించారు. "సెప్టెంబర్‌లో సాంగ్స్ రికార్డు చేస్తాం. అక్టోబర్‌లో రాజమండ్రి పరిసరాలలో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ జరుగుతుంది," అన్నారాయన. డాక్టరిణి (లేడీ డాక్టర్) భ్రమరాణి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. నూతన నటీనటులతోపాటు జ్యోతిలక్ష్మి పాత్ర పోషిస్తుంది. మధురాధర్ కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, సాయిప్రసాద్ ఛాయ, కె. సత్యం కూర్పు, ఎన్. గోపాల్ కథనంతో నిర్వహణ : హరిబాబు.



'మొగుడు కావాలి'లో
చిరంజీవి, గాయత్రి

సినిమా

గూటిలోని రామచిలుకలో శివుడు చెప్పేవేదం

స్కూలు ప్యూన్ శివుడు (సంగీత దర్శకుడు చక్రవర్తి) స్కూలుకు ఆలస్యంగా వచ్చాడు. ఎదురుగా హెడ్మాస్టర్ తేరన్న ధైర్యంతో రిజిస్టర్‌లో సంతకం పెడుతూండగా హెడ్మాస్టర్ (నాగభూషణం) వచ్చి, "టైమెంత ?" అని అడిగారు.

"మీ చేతికి వాచీ పెట్టుకొని, నన్ను టైమడుగుతారేమిటండీ ?" అన్నాడు ప్యూన్.

"అది సరేనోయ్ ! స్కూలుకింత ఆలస్యంగా రావటం ఏమిటని చెప్పేసని ప్రశ్నిస్తున్నాను. ఆఁ! ఛీ ! తాష్టుడా! తాపీ! ఏం తాగొచ్చావురా, మూర్ఖుడా!"

"ఓయబ్బో ! మున్సిపాల్టీ స్కూళ్ళిచ్చే జీతాల్లో ముస్కీ, బ్రాందీ తాగటానికూడా మిగులుద్దా ! సార్ ? నాటే ! తెలియనోడెవడో దానికి నాటని పేరెట్టాడు, సార్ ! వప్పుడిగితే దాన్ని సీటువారి. హోల్ పెపంచం మొత్తంమీద అదొక్కటే, సార్, కల్తీలేని సరుకు. యిది ఈ శివుడు చెప్పేయేదం," అంటూ వెళ్ళి ఆయాసంగా గంట కొట్టసాగాడు.

"ఏమిట్రా అంత మెల్లిగా కొడుతున్నావేం గంట ? పిల్లలకు వినపడొద్దా అని చెప్పేసని ప్రశ్నిస్తున్నాను."

"వినపడక పోవడానికి ఆళ్ళేం నాలాగ నాటు కొట్టరా, సార్ ? నిజానికి కలాసులో పిల్లలు పాఠాలకంటే శ్రద్ధగా గంటే వింటారు, సార్ ! ఇది శివుడు చెప్పేయేదం. అటు చూడండి," అని శివుడు అంటూండగానే పిల్లలు క్లాసులోంచి పరుగెత్తుకు రావడం చూసి హెడ్మాస్టర్ చకితుడయ్యాడు.

కె. జి. పి. ప్రొడక్షన్స్ "గూటిలోని రామచిలుక" చిత్రాన్ని జి. రామమోహనరావు దర్శకత్వంలో శివలింగేశ్వరరావు సమర్పిస్తున్నారు. నిర్మాణం : విజయ బాపినీడు.

పారిస్‌లో 47 రోజులు

పూర్తిగా పారిస్ నగరంలో చిత్రీకరణ జరిగి తొలి దక్షిణ భారత చిత్రం "47 రోజులు" "ఐఫెల్ టవర్, ఆర్క్ డి ట్రాంఫ్, నెపోలియన్ పాలెస్, కంకార్డ్, ఇన్‌వాలిడే, చార్లెస్ డి గాల్ విమానాశ్రయంలో షూటింగ్‌లు జరిపాం. పగలు 6 నుండి రాత్రి 10 వరకు సూర్యకాంతి ఉండడం వల్ల చిత్రాన్ని త్వరితగతిన పూర్తిచేయగలిగాం. పారిస్‌లోని వీధుల్లో రమాప్రభ సిగరెట్ తాగుతూ 'అలాంటిలాంటమ్మని కాను. ఆంధ్రా పిల్లనయ్యో' అంటూ పాడే పాటను చిత్రీకరించాం. సుప్రసిద్ధ తమిళ రచయిత్రి శివశంకరి నవల '47 రోజులు'కు అనుగుణంగా పారిస్‌లోని బ్రహ్మాండమైన భూగర్భ రైల్వే నిలయంలో రాత్రి వేళల్లో జరిగే వర్గాలను షూట్ చేశాం. జూలై 14న ఫ్రెంచ్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జరిగిన వేడుకలలో చిరంజీవి, జయప్రద పాల్గొనే సన్నివేశాలను చిత్రీకరించాం," అని తెలియజేశారు డైరెక్టర్ కె. బాలచందర్. శరత్ బాబుతో పాటు అన్ సెట్రేషియా అనే ఫ్రెంచ్ తార కూడా ప్రముఖ పాత్ర ధరించింది. గణేశ్‌పాత్రో సంభాషణలు, ఆత్రేయ గీతాలు, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, లోకనాథ్ ఛాయ, కిట్టు కూర్పు తెరవెనుక హంగులు. కమలహాసన్ – శ్రీదేవి జంటలో ప్రేమాలయ నిర్మించిన మరొక చిత్రం "ఆకలి రాజ్యం" విడుదల అయ్యాకే ఈ "47 రోజులు" చిత్రం విడుదలవుతుందని చెప్పారు నిర్మాత ఆర్. వెంకట్రామన్.

ప్రేమ నాటకం

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో పరిమళ ఆర్ట్ క్రియేషన్స్‌వారి పై చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 1న ప్రారంభమైంది. మురళీమోహన్, శరత్‌బాబు, నూతన్ ప్రసాద్, రాళ్ళపల్లి, నాగభూషణం, రమణమూర్తి, శారద, సంగీత, రోజారమణి, గిరిజ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. కాశీ విశ్వనాథ్, వేటూరి, సత్యం, రంగ, నరసింహారావు, వెంకట్రామన్, శ్రీనివాస్, తులసి, రమణ, కోటేశ్వరరావు, అరుణ, అమర్‌నాథ్ తెరవెనుక కృషి చేస్తున్నారు. శంకరయ్య, నందకుమార్, బాలనాగయ్య, స్వామి నిర్మాతలు.


శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు
అన్నపూర్ణా స్టూడియోస్
పిల్ల జమీందార్
దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు
నిర్మాతలు: వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని
అన్నపూర్ణా ఫిలింస్
JAGAPATHI

సినిమా

లక్ష్మణ్‌గోరే దర్శకత్వంలో

"అక్టోబర్ రెండవ వారంలో షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు పి. శ్రీరాములు యాదవ్. ఈయన నిర్మించే శ్రీ శక్తి క్రియేషన్స్ వారి చిత్రానికి ఆగస్టు 22న తొలి గీతం రికార్డయింది. ముప్పై ఏళ్ళకు పైగా పలు భాషా చిత్రాలకు ఛాయాగ్రాహకుడుగా పనిచేసి, లోగడ ఒక తమిళ చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం వెలిపిన లక్ష్మణ్‌గోరే ఈ చిత్రానికి ఛాయ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వబాధ్యతలు వహిస్తున్నారు. పి. నాగభూషణం యాదవ్ కథకు ఎం. కె. రాము మాటలు, పాటలు రాశారు. శంకర్ సంగీత దర్శకుడు.



'స్వర్గం'లో ఎస్. [illegible], జయసుధ



'జాలు మారాలి'లో కాంతారావు

ఇరుగు - పొరుగు

★ ఇటీవలే స్వర్గస్థులైన హాలివుడ్ హాస్య నటుడు పీటర్ సెల్లర్స్‌కు, బెంగాలీ నటుడు ఉత్తమ్‌కుమార్‌కు కొన్ని పోలికలున్నాయి. ఇద్దరూ జూలై 24న తమ 54వ ఏట మరణించారు. ఇద్దరూ తమ తమ భార్యల నుంచి విడాకులు పొంది, చివరి దశల్లో తిరిగి కలుసుకున్నారు.

★ పీటర్ సెల్లర్స్ జన్మించింది బెంగళూరులో అన్న విషయం చాలామందికి తెలీదు. మరో విచిత్రమేమిటంటే – స్విట్జర్లాండ్‌లోని అతని సొంత భవంతి పేరు "ఓం శాంతి".

★ రజనీశర్మ నేపాలీ వనిత. బొంబాయిలో పెరిగింది. బాల్యంలో 'దీప' పేరున కొన్ని హిందీ చిత్రాల్లో నటించింది.

★ దీప అసలు పేరు మేరీ జాస్పిన్ అల్‌ఫోన్సా.

★ సీమ పదవ తరగతి వరకు చదువుకుంది. ఐతే, ఐదు స్కూళ్ళల్లో. 1 నుంచి 3 వరకు రాయపేటలోని 'అవర్స్ విద్యాలయం'లో, 4వ తరగతి రాయపేట మిషన్ స్కూల్‌లో, 5–6 పరశువాకంలోని లేడీ ఎం. సి. టి. స్కూల్‌లో, 7–8 కోడంబాక్కంలోని ఎం.జి.ఆర్. స్కూల్లో, 9–10 కోడంబాక్కం గవర్నమెంట్ స్కూల్‌లో.

★ "ఒరే వానం, ఒరే భూమి – అనే చిత్రం షూటింగ్‌కు సీమ, నేను స్టేట్స్‌కు వెళ్ళినప్పుడు అక్కడామె 'సాటర్ డే నైట్ ఫీవర్' చిత్రాన్ని ఎన్నోసార్లు చూసింది. అందులోని డిస్కో డాన్స్ ఆమెనెంతో ఆకర్షించింది. అలాంటి డాన్స్‌ను ఏదైనా చిత్రంలో చేయాలని ఆమె ఆశ పడింది. ఇటీవలే 'కాళి' చిత్రం చూశాను. అందులో ఆమె ఆ కోర్కెను తీర్చుకుంది," అంది లక్ష్మి.

★ నటుడు, కథకుడు, నిర్మాత, దర్శకుడు, ఎడిటర్ మనోజ్‌కుమార్ ఇటీవల కవిగా మారాడు. అతని "క్రాంతి" చిత్రం కోసం ఒక భజన గీతాన్ని అల్లాడటకూడా.

దాసరి హిందీ చిత్రాలు

ఒక వంక తెలుగులో మహానటులు పాల్గొనే చిత్రాలకు రచన, దర్శకత్వ భారాలు వహిస్తున్న దాసరి నారాయణరావు హిందీలో అగ్రశ్రేణి నటులు నటించే ఆరు చిత్రాలకు దర్శకత్వం వెలువరిస్తున్నారు. అవి పద్మాలయా వారి "మాయదారి మల్లిగాడు", జితేంద్ర నిర్మించే "ఏడంతస్తుల మేడ", ఇంకా "సుజాత, శివరంజని, గోరింటాకు" తోపాటు మరో చిత్రమని తెలియజేశారాయన. ★